సాక్షి 24|7

గుంటూరు

గురువారం
4-1-2018

అసలేం జరిగింది?

- చర్చనీయాంశమైన తాంత్రిక పూజలు
- స్తంభించిన దుర్గగుడి కార్యకలాపాలు
- దుర్గగుడి ఈవో బదిలీ అంటూ ప్రచారం
- ఆలయం శుద్ధి చేసేందుకేనని వివరణ
- పాలకమండలి, ఈవో మధ్య బయటపడిన విభేదాలు




13లో

‘ప్లాట్ల కేటాయింపుల్లో రాజధాని రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటాం. ప్లాట్ల సైజులు, పరిమాణాల విషయంలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోం.’

– రైతులతో భేటీ అయిన పలు సందర్భాల్లో సీఆర్డీఏ అధికారులు చెప్పిన మాటలివి.

..వాస్తవ పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ప్లాట్ల కేటాయింపునకు తూట్లు పొడుస్తూ.. పూటకో మాట చెబుతూ సీఆర్డీఏ అధికారులు రైతులను మోసం చేస్తున్నారు. కోరుకున్నట్టే, కోరుకున్న సైజుల్లోనే రాజధాని స్థలాలు ఇస్తామని చెప్పి లేఅవుట్లలో ప్లాట్ల పంపకాన్ని ఇష్టానురీతిన మార్చేశారు.



ప్లాట్లు.. తూట్లు

- రాజధాని రైతుల ప్లాట్ల సైజుల్లో భారీ మార్పులు
- కోరిన విధంగా కాకుండా రైలు పెట్టెల్లా విస్తీర్ణం
- ప్లాట్ల కేటాయింపులో ప్లేటు ఫిరాయింపు
- నేటికీ పూర్తికాని లేఅవుట్ల అభివృద్ధి పనులు

8లో



ఉదయం 11.30 గంటల వరకు జనం లేక వెలవెలబోతున్న మాచర్ల జన్మభూమి సభ

అంతా ఆర్భాటమే

జన్మభూమి సభలంటే..జనంతో పని లేదు..ఒక వేళ జనం వచ్చినా వారు చెప్పే సమస్యలతో అంతకన్నా పని లేదు.. సమస్యలు చెప్పినా వినే ఓపిక అసలు లేనే లేదు..ప్రోటోకాల్ సంగతి పట్టించుకున్న దిక్కే లేదు.. అంతా ఊకదంపుడు ఉపన్యాసం.. ప్రభుత్వం గురించి ప్రభుత్వంచే రాసిన స్క్రిప్ట్ చదవడం. ఎవరైనా సమస్యల గురించి ప్రశ్నిస్తే దౌర్జన్యంగా నోరు నొక్కేయడం, ఎక్కువ గొంతులు ఏకమై ఏకరువు పెడితే పోలీసులను రంగంలోకి దింపేయడం..ఇదీ జిల్లాలో బుధవారం జరిగిన జన్మభూమి గ్రామసభల తీరు. అర్హులొచ్చి ప్రభుత్వ పథకాలు రావడం లేదయ్యా అని మొరపెట్టుకుంటే టీడీపీ కార్యకర్తలా, ఇతర పార్టీ వారా ? అని తేరిపారా చూసి..అప్పుడు వారి అర్హత నిర్ణయిస్తున్నారు. మొత్తంగా ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ సమావేశాల్లా మార్చేస్తున్నారు.

18లో

హైధరబాదుడు

పల్లె గూటికి పండగొచ్చింది. సంక్రాంతి సంబరాల్లో మునిగిపోయేందుకు పట్నం వాసులను రారమ్మని పిలుస్తోంది. అందుకే వివిధ ప్రాంతాల్లో ఉన్న వారంతా జన్మభూమి ఒడిలోకి వచ్చేస్తున్నారు. ఇదే అదనుగా ప్రైవేటు ట్రావెల్స్ దోపిడీకి తెరతీసింది. అడ్డూ అదుపూ లేకుండా రేట్లు పెంచేసింది ప్రయాణికుల జేబులు గుల్ల చేస్తోంది.

8లో

ప్రకృతి వ్యవసాయంతో మేలు



- భూమికి సరైన పోషకాలు అందించాలి
- ప్రకృతి వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్

16లో

అనురాధకు సావిత్రిబాయిపూలే ఆస్కార్ అవార్డు



చేబ్రోలు: చేబ్రోలు భవిత సెంటర్ ఐఈఆర్ టీచర్ జి.అనురాధకు రాష్ట్ర స్థాయి సావిత్రి బాయి పూలే అస్కార్ అవార్డు లభించింది. చేబ్రోలు మండలం కొత్తరెడ్డిపాలానికి చెందిన గాదె అనురాధ భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు రీసోర్స్ పర్సన్‌గా పనిచేస్తున్నారు. వికలాంగ చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి శిక్షణ ఇవ్వటంతో పాటు పలు సేవా కార్యక్రమాల్లో అనురాధ పాల్గొని మన్ననలు పొందారు. విశాఖ పట్టణంలోని ఆంధ్రా యూనివర్సిటీలో బుధవారం సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అనురాధకు మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డును అందజేశారు.సర్వశిక్షాభియాన్ రాష్ట్ర పీడీ శ్రీనివాసులు, విశాఖ జిల్లా ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్‌పర్సన్ తదితరులు పాల్గొన్నారు. అనురాధను అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

బేస్‌బాల్ జిల్లా బాలుర, బాలికల జట్టు ఎంపిక

అమరావతి(పెదకూరపాడు) జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బేస్‌బాల్ సీనియర్స్ సెలక్షన్స్ అమరావతిలోని ఎస్ఆర్‌కె హెచ్ఎస్ పాఠశాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సెలక్షన్‌కు 100 బాలురు, 70 బాలికలు జిల్లా నలుమూల నుంచి హాజరయ్యారు. బాలురు 16 మంది, బాలికులు 19 మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. సజ్జనరావు, కార్యదర్శి కడియం జయరావు, ట్రెజరర్ అనురాధ మాట్లాడుతూ ఈ నెల 17న జరిగే రాష్ట్రసాయి పోటీల్లో జిల్లా తరుపున ఈ జట్టు పాల్గొంటుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు కిరణ్, నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, రమాదేవి, గంగాధరావు, పాల్గొరు. ఎంపికై న జిల్లా జట్టును గుంటూరు జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ చైర్మన్ తేళ్ల వెంకటేష్‌యాదవ్ అభినందించారు.

'సాక్షి' పండుగ సంబరాల్లో

రోజుకో లక్షాధికారి

- కస్టమర్లకు ఆశ్చర్యపరిచే బహుమతులు
- 10వ రోజు విజేత జె.ఎన్.రావు విజేత సూపర్‌మార్కెట్ కస్టమర్

ఎస్‌వీఎన్‌కాలని : గుంటూరులో సాక్షి పండుగ సంబరాలు రూ.లక్షల బహుమతితో రోజుకొకరి కుటుంబాల్లో ఆనందకాంతులు నింపుతున్నాయి. బుధవారం సాక్షి పండుగ సంబరాలు 10వ రోజు లక్కీడ్రా విజేతలను ప్రకటించారు.

అరండల్‌పేటలోని కార్పొరేట్ వెంచర్స్‌లో

నగరంలోని అరండల్‌పేట10వ లైనులోని కార్పొరేట్ వెంచర్స్ కార్యాలయంలో 10వ రోజు డ్రా విజేతల ఎంపిక ప్రక్రియ కొనసాగింది. 9వ రోజు డ్రా విజేత చిన్నారి అఖిలి. దేదీప్య 10వ రోజు డ్రా విజేతను ఎంపిక చేశారు. ఇందులో విజేత సూపర్ మార్కెట్ కస్టమర్ జె.ఎన్.రావుకు బంపర్ బహుమతి రూ.లక్ష నగదు వరించింది. కార్పొరేట్ వెంచర్స్ అధినేత ఎం.చైతన్య విజయకర్, కార్యాలయ సిబ్బంది, పలువురు కస్టమర్లు డ్రాలను తీసి ఐదుగురు కన్సొలేషన్ బహుమతుల విజేతలను ఎంపికచేశారు. సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి, మేనేజర్ చిత్తరంజన్ పాల్గొన్నారు. డ్రా ప్రక్రియ పారదర్శకంగా కొనసాగడంపై కొనుగోలు దారులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

10వ రోజు డ్రా విజేతలు వీరే

సాక్షి పండుగ సంబరాల్లో భాగంగా 10వ రోజు బుధవారం నిర్వహించిన డ్రాలో విజేత సూపర్‌మార్కెట్ కస్టమర్ జె.ఎన్.రావు బంపర్ బహుమతిగా రూ.లక్ష నగదును సొంతం చేసుకున్నారు. మొదటి కన్సొలేషన్ బహుమతిని జి.ఎం.రెడ్డి (ఠాగూర్ మోడ్రన్ రా రైస్‌మిల్), రెండో కన్సొలేషన్ జి.రెడ్డి (మూర్తి ఫ్యాషన్స్), మూడో కన్సొలేషన్ పి.సూర్య నారాయణ(విజయ్ డిజిటల్స్) నాలుగో కన్సొలేషన్ డి.రాణి(విజయ్ డిజిటల్స్), ఐదో కన్సొలేషన్ జి.పుల్లారావు (ఆప్షన్స్ మొబైల్స్) గెలుపొందారు.

స్పాన్సర్‌లు వీరే

సాక్షిపండుగ సంబరాలకు ప్రధాన స్పాన్సర్‌గా విజయ్ డిజిటల్స్ వ్యవహరిస్తోంది. స్పాన్సర్‌గా విజేత సూపర్‌మార్కెట్, పవర్డ్ బై గా ఆప్షన్ మొబైల్స్, కోస్పాన్సర్‌గా సరిపూడి సుజుకి, మూర్తి ఫ్యాషన్స్, కార్పొరేట్ వెంచర్స్, ఠాగూర్ మోడరన్ రైస్‌మిల్ వ్యవహరిస్తున్నాయి. గిఫ్ట్ స్పాన్సర్‌గా ట్రిప్లెక్స్ సోప్స్, స్మార్ట్‌లైఫ్, సెల్‌కాన్ మొబైల్స్, వైట్‌హౌస్ ఫ్యాషన్ ఫర్ మెన్, నిత్యం వంటనూనెలు, బాలాజి స్వీట్స్ వ్యవహరిస్తున్నాయి.



పదో రోజు డ్రా తీస్తున్న తొమ్మిదో రోజు విజేత అఖిలి దేదీప్య

అందరిలో ఆసక్తి

గుంటూరులో కొనసాగుతున్న సాక్షి పండుగ సంబరాలు విశేష ప్రజాధరణ పొందుతున్నాయని, ఇందులో భాగస్వామ్యులమైన మా కార్పొరేట్ వెంచర్స్‌లో ప్లాట్‌లు కొనుగోలుకు కస్టమర్ల నుంచి విశేష స్పందన లభిస్తోందని కార్పొరేట్ వెంచర్స్ చైర్మన్ ఎం.చైతన్య విజయకర్ హర్షం వ్యక్తంచేశారు. ఊహించనిరీతిలో కస్టమర్లను బహుమతులు వరించడం మంచి పరిణామమని ఆయన అన్నారు. 9వ రోజు లక్కీ డ్రా విజేత చిన్నారి ఎ.దేదీప్య మాట్లాడుతూ సాక్షి పండుగ సంబరాలు కస్టమర్లకు కానుకవంటిదని అన్నారు. గుంటూరులో సాక్షి పండుగ సంబరాలు జనవరి 7వ తేదీవరకు కొనసాగుతాయని సాక్షి యాడ్స్ రీజినల్ మేనేజర్ వెంకటరెడ్డి తెలిపారు. పండుగ సంబరాలకు టీవీ పార్టనర్‌గా సాక్షి టీవీ, రేడియో పార్టనర్‌గా రెడ్ ఎఫ్ఎం వారు వ్యవహరిస్తున్నారు.

ఉన్నత విద్యకు సాక్షి అందించిన భరోసా



నేను ఊహించని అదృష్టం ఇది. ఇందుకు మొదట సాక్షి పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. నేను ఏడవ తరగతి చదువుతున్నాను. మమ్మీవాళ్లతో కలిసి విజేత సూపర్‌మార్కెట్‌లో షాపింగ్‌కు వెళ్లాను. అక్కడి సిబ్బంది సాక్షి పండుగ సంబరాలు కూపన్ ఇచ్చారు. నేనే నా పూర్తి వివరాలు నింపి డ్రాప్‌బాక్స్‌లో వేశాను. లక్కీడిప్‌లో రూ.లక్ష బహుమతి లభించడం ఆనందంగాఉంది. నా ఉన్నత విద్యకు 'సాక్షి పత్రిక' అందించిన అపూర్వ కానుకగా ఈ నగదు బహుమతిని స్వీకరిస్తున్నాను.

– చిన్నారి ఆఖిలి దేదీప్య – 9వ రోజు లక్కీడ్రా విజేత

కొనుగోలుదారుల నుంచి స్పందన అనూహ్యం



గుంటూరులో ప్రవేశపెట్టిన సాక్షి పండుగ సంబరాలకు విశేష ప్రజాధరణ లభిస్తోంది. రాజధాని ప్రాంతంగా జిల్లా అవతరించిన తరువాత ప్లాట్‌లు కొనుగోలుకు జిల్లావాసులు అమితంగా ఇష్టపడుతున్నారు. దీంతో కార్పొరేట్ వెంచర్స్ ఆధ్వర్యంలో రాజధాని అమరావతి పరిధిలో నూతన ప్రాజెక్టులు చేపడుతున్నాం. సాక్షి పండుగ సంబరాల్లో పాల్గొంటున్న కొనుగోలుదారులు మా వెంచర్స్‌లో కొనుగోళ్లకు అధిక ప్రాధాన్యమిస్తున్నారు. వారి ఆకాంక్షలకు తగ్గట్లుగా బహుమతులు గెలుపొందడం శుభపరిణామం.

– ఎం.చైతన్య విజయకర్ – చైర్మన్ కార్పొరేట్ వెంచర్స్

'జన్మభూమి'లో ఒత్తిడి తేవాలి

వైఎస్సార్ సీపీ గుంటూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రావి వెంకటరమణ



సమావేశంలో పాల్గొన్న రావి వెంకటరమణ, నేతలు

పట్నంబజారు(గుంటూరు): జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవాడికీ న్యాయం జరిగేలా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పార్టీ గుంటూరు పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు రావి వెంకటరమణ పిలుపునిచ్చారు. గుంటూరు తూర్పు నియోజవర్గంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం పార్టీ గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, సమన్వయకర్తల సమావేశం జరిగింది. రావి వెంకటరమణ మాట్లాడుతూ చంద్రబాబు సర్కార్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. గుంటూరు పార్లమెంట్ సమన్వయకర్త లావు శ్రీకృష్ణదేవరాయులు మాట్లాడుతూ కేవలం అభూత కల్పనలు తప్ప ఆచరణలో ప్రభుత్వం చేస్తోంది ఏమి లేదని విమర్శించారు. తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్‌ముస్తఫా మాట్లాడుతూ జన్మభూమిలో దరఖాస్తులు బుట్టదాఖలు అవుతున్నాయన్నారు. మంగళగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువజన, విద్యార్థులకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేని చంద్రబాబు సర్కార్‌పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని హెచ్చరించారు.రాష్ట్ర కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను తెలుసుకుని..నవరత్నాల జీవితాన్ని ప్రతి ఒక్కరికీ అందజేసేందుకు ప్రజా సంకల్పంతో పాదయాత్రికుడై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి మేకతోటి సుచరిత మాట్లాడుతూ జననేత వైఎస్ జగన్ చేపట్టిన పాదయాత్ర రాష్ట్ర భవిష్యత్తుకు దశ, దిశ నిర్దేశించనుందన్నారు. తెనాలి, తాడికొండ నియోజకవర్గాల సమన్వయకర్తలు అన్నాబత్తుని శివకుమార్, కత్తెర సురేష్‌కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను విస్మరించి, అడ్డుఅదుపులేని అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

గ్రామ సభలపై కలెక్టరేట్‌లో నిఘా

గుంటూరు వెస్ట్: ప్రస్తుతం నడుస్తున్న ఐదో విడత జన్మభూమి– మాఊరు కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్‌లో ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 11వ తేదీ వరకు దీనిని నిర్వహిస్తారు. జిల్లాలోని 17 నియోజక వర్గాలకు గానూ ఒక్కొక్కదానికి ఒక కంప్యూటర్ ఆపరేటర్‌ను నియమించారు. సుమారు 25 కంప్యూటర్లను దీనిలో ఉపయోగిస్తున్నారు. ప్రతి రోజు వివిధ ప్రాంతాల్లో జరిగే జన్మభూమి కార్యక్రమ వివరాలు ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరతాయి. సమస్యను బట్టి ఆయా శాఖలకు వాటిని పంపిస్తారు. ఆ ఉద్యోగులు వాటిని వెంటనే పరిష్కరించాలి. దీనికోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 4099 ఏర్పాటు చేశారు. దీనివల్ల ప్రభుత్వానికి సమస్యల వివరాలు, వాటి పరిష్కారాలు అందుతాయి. కలెక్టర్ కోన శశిధర్ ప్రత్యేకంగా దీనిని పర్యవేక్షిస్తున్నారు. బుధవారం జాయింట్ కలెక్టర్ క్రితికా శుక్ల దీనిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదులు చేరుతున్నాయో లేదో వాటిని ఎంత వరకు పరిష్కరిస్తున్నారు అనే అంశాలను ఆమె పరిశీలించారు. కొన్ని సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌వో నాగబాబు పాల్గొన్నారు.

సమర్పిస్తున్నాం

ఈ పేజీలో నిర్దేశించిన షాపులలో కొనుగోలు చేయండి.

లక్కీడ్రా కూపన్ పొందండి.. లక్షాధికారి కండి...

మరియు మరెన్నో కన్సులేషన్ బహుమతులు పొందండి

1వ సాక్షి పండుగ సంబరాలు
డిసెంబర్ 24-2017 నుండి జనవరి 07-2018 వరకు

మీ కస్టమర్లను లక్షాధికారులను చేయడానికి వస్తోంది.

సాక్షి పండుగ సంబరాలు గత 8 సంవత్సరాలుగా హైదరాబాద్, వైజాగ్ మరియు విజయవాడ నగరాలలో ఘన విజయం సాధిస్తూ... ఎంతో మందిని లక్షాధికారులను చేసింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం గుంటూరులో అతి పెద్ద షాపింగ్ ఫెస్టివల్‌ని **విజయ్ డిజిటల్** వారి సౌజన్యంతో **సాక్షి** మీ కోసం తెస్తుంది. ఈ పండుగ సంబరాలలో మీరు పాలుపంచుకుని మీ కస్టమర్లకు పండుగ ఆనందాన్ని కలుగ జేయండి.

పండుగ సంబరాల కాలంలో ఈ క్రింద సూచించిన షాపులలో షాపింగ్ చేసి ప్రతిరోజూ వారు అందించే లక్కీ కూపన్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతులతో పాటు 15 రోజులు రోజూకో **లక్ష నగదు బహుమతి** కూడా గెలుచుకునే అద్వితీయ అవకాశాన్ని పొందండి.



గమనిక : విజయ్ డిజిటల్, విజేత సూపర్ మార్కెట్, ఆప్షన్స్ మొబైల్ షోరూమ్, కో-స్పాన్సర్స్ మరియు ఈ పేజీలో ప్రచురించిన షోరూమ్స్‌లో షాపింగ్ చేసి లక్కీ డ్రా కూపన్స్ పొందండి.

సాక్షి పండుగ సంబరాలు

10వ రోజు డ్రా విజేతలు

వేదిక : కార్పొరేట్ వెంచర్స్, అరండల్‌పేట 10/3, గుంటూరు


బహుమతి	కూపన్ నెం.	విజేత పేరు	షోరూం పేరు
బంపర్ బహుమతి	055959	జి.నాగేశ్వరరావు	విజేత సూపర్ మార్కెట్
మొదటి కన్సులేషన్	039700	జి.యమ్. రెడ్డి	ఠాగూర్ రైస్ మిల్
రెండవ కన్సులేషన్	050526	జి. రెడ్డి	మూర్తి ఫ్యాషన్స్
మూడవ కన్సులేషన్	044413	పి. సూర్యనారాయణ	విజయ్ డిజిటల్
నాల్గొవ కన్సులేషన్	044474	డి. రాణి	విజయ్ డిజిటల్
ఐదవ కన్సులేషన్	030376	జి.పుల్లారావు	ఆప్షన్ మొబైల్స్

సాక్షి పండుగ సంబరాలు

11వరోజు డ్రా నేటి సాయంత్రం 4 గంటలకు

వేదిక : విజయ్ డిజిటల్
ఇన్నర్‌రింగ్‌రోడ్, గుంటూరు

సాక్షి పండుగ సంబరాల ప్రకటనల కొరకు సంప్రదించండి.
సెల్ : 9912220746, 9912220356



ఏడుకొండలు మృతదేహానికి అంత్యక్రియలు

దమ్మనవారిపాలెం(కర్లపాలెం): పిట్టలవానిపాలెం మండలం పోతన కట్టవారిపాలెం పంచాయతీ పరిధిలో హత్యకు గురైన మన్నెం ఏడుకొండలు మృతదేహానికి కుటుంబ సభ్యులు బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత బాపట్ల ఏరియా వైద్యశాలలో ఏడుకొండలు మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించగా స్వగ్రామం దమ్మనవారిపాలెం గ్రామానికి తీసుకువచ్చారు. అనంతరంఅంత్యక్రియలు నిర్వహించారు. ఏడుకొండలు హత్య ఘటనలో ముద్దాయిగా భావిస్తున్న ఉప్పాల నాంచారయ్య మంగళవారం పురుగుల మందు తాగి రేపల్లెలో మృతిచెందటంతో బుధవారం అతని మృతదేహానికి పోస్టమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించగా స్వగ్రామం దమ్మనవారిపాలెం గ్రామానికి తీసుకువచ్చారు. నాంచారయ్య మృతదేహానికి గురువారం అంత్యక్రియలు నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో ఎలాంటి అల్లర్లు జరుగకుండా కర్లపాలెం ఎస్ఐ అశోక్‌బాబు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ



బాపట్ల: పారిశుద్ధ్య కార్మికులు తమ ఆరోగ్యానికి కాపాడుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లీశ్వరీ సూచించారు. పట్టణంలోని 44మంది శాశ్వత కార్మికులకు బుధవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్మికులు మద్యం సేవించి ఆరోగ్యాన్ని పాడుచేసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుమ్మల వెంకట కృష్ణయ్య, మేనేజర్ ముకిరి చంద్రమోహన్, డీఈ సాంబశివరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీపతి, కరుణ ఉన్నారు.

వెండితెర తెలుగు/హిందీ

బాపట్ల	
ఒక్క క్షణం	అలంకార్
వివేకం	అన్నపూర్ణ
హలో	శ్రీనివాస
ఖాజీపాలెం	
ఎంసీఏ	విజయలక్ష్మి పిక్చర్ ప్యాలెస్
పిట్టవానిపాలెం	
ఇంద్రసేన	వెంక్రటామా పిక్చర్ ప్యాలెస్
కర్లపాలెం	
టెన్	తిరుమల వెంకటేశ్వర

ఉపాధి డబ్బులు ఇప్పించండి

- పేరలిపాడులో జన్మభూమి సభలో గ్రామస్తుల ఆగ్రహం

పేరలిపాడు(కర్లపాలెం):

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కొంత మందికి కూలీలకు వేతనం ఇవ్వలేదని పేరలిపాడు గ్రామస్తులు జన్మభూమి మాఊరు గ్రామసభలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని పేరలిపాడు గ్రామంలో బుధవారం సర్పంచి జోగి రాహేలు అధ్యక్షతన తహసీల్దార్ ఎన్‌వి ప్రసాద్ టీమ్ ఆధ్వర్యంలో జన్మభూమి మాఊరు గ్రామసభ జరిగింది. ఈ సభలో గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం మేట్ మేరుగ సంసోను మాట్లాడుతూ తమ పరిధిలోని ఉపాధి పనిచేసిన కూలీలకు ఒక్కొక్కరికి 3 నుంచి 5 రోజుల వరకు కూలీ అకౌంట్లలో జమ కాలేదని అధికారులను నిలదీశారు. ఈ విషయమై సభలో కొంత గందరగోళం నెలకొంది. తహసీల్దార్ ఎన్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ వేతనాలు రావాల్సిన కూలీలందరికీ నగదు బ్యాంకులో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం దమ్మనవారిపాలెం గ్రామంలో జరుగుతున్న జన్మభూమి మాఊరు గ్రామసభలో ఉన్న ఎంపీడీవో శరత్‌బాబుకు ఉపాధి హామీ కూలీల వేతనాల గురించి ఫోన్‌లో వివరించారు. శరత్‌బాబు మధ్యాహ్నం 2 గంటలకు పేరలిపాడు గ్రామానికి వచ్చి ఉపాధికూలీ రాని వారి పేర్లను అడిగి తెలుసుకున్నారు. బ్యాంక్ అకౌంట్లకు ఆధార్ లింక్ చేయటంలో కొన్ని సాంకేతిక సమస్యల వల్ల కొంత మందికి ఉపాధి హామీ పనుల కూలీ బ్యాంకులో జమ కాని విషయం వాస్తవమేనని సమస్య త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

దమ్మనవారిపాలెం గ్రామంలో...

దమ్మనవారిపాలెం గ్రామంలో సర్పంచి మాడసాని ముసలయ్య అధ్యక్షతన ఎంపీడీవో శరత్‌బాబు టీమ్ ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ప్రజలు తమ సమస్యలు తెలిపారు. తన భర్త మృతిచెంది రెండేళ్లు గడిచినా తనకు వితంతు పింఛను మంజూరు కాలేదని అధికారులకు తెలిపారు. గృహాలు, వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేయాలని అర్జీలు అందజేశారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో కమిటీ ప్రత్యేక అధికారి ఏవీఎస్ శాస్త్రి , ఎంపీపీ మాడా వెంకటరత్నం, ఏఎంసీ చైర్మన్ పెనుమెత్స ఆంజనేయరాజు, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, వసుంధరాలక్ష్మీ,వివిధ శాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ కూలీ డబ్బులు ఇవ్వలేదని మస్టర్ కాపీ ఎంపీడీవోకి చూపుతున్న పేరలిపాడు గ్రామస్తులు



స్కాలర్ షిప్ ఉత్తర్వులు అందిస్తున్న జడ్పీటీసీ సభ్యులు

పింఛన్ల మంజూరులో వివక్ష తగదు

సంగుపాలెం(పిట్టలవానిపాలెం): పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేయాలని జెడ్పీటీసీ సభ్యులు చిరసాని నారపరెడ్డి కోరారు. మండలంలోని సంగుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం గ్రామ సర్పంచ్ రెబ్బగుంట శివ శంకర్ అధ్యక్షతన జన్మభూమి మా ఊరు ఐదవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇటీవల ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పింఛన్‌లు ఇస్తామని హామీ ఇచ్చారని కానీ నేడు అందుకు విరుద్ధంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజా సాధికార సర్వే పేరుతో జన్మభూమి కమిటీ వారు వారిక అనుకూలమైన వారిని మాత్రమే ఎంపిక చేశారని విమర్శించారు. మండల స్థాయి అధికారులు పాల్గొని తమ శాఖల వారీగా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పథకంలో ఉన్నవారి పిల్లలకు స్కాలర్ షిప్‌ల ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ జిలాని, ఈవోపీర్డీ సుజాత, ఎంపీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ఆరీఫున్నీసా, వెలుగు ఏపీఎం సుజాత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాషా, బసవకుమారి, ప్రేమరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖ పనితీరుపై ప్రజల ఆగ్రహం

సంగుపాలెం(పిట్టలవానిపాలెం):పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన ఐదో విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో గందరగోళం పరిస్థితి నెలకొంది. సభ ప్రారంభమైన అనంతరం చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విస్తరణాధికారి సాంబయ్య ప్రసంగాన్ని ప్రారంభించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని చందోలు ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకోవాలని, ప్రతి నెలా మీ గ్రామానికి 104 (చంద్రన్న చంచార వైద్యశాల) వాహనం వస్తుందని తెలియజేశారు. దీంతో ఆగ్రహానికి గురైన గ్రామ సర్పంచి వెబ్బగుండు శివశంకర్‌తో పాటు గ్రామస్తులు ఒక్కసారిగా మండిపడ్డారు. ఇలాంటి కల్ల బొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయవద్దని ఆసుపత్రికి రోగంతో వస్తే కనీసం మందుబిళ్ళలు ఇచ్చే పరిస్థితి ఉండదని, వైద్యుల కోసం ఎదురు చూసి తిరిగిరావలసి వస్తుందని ప్రజలు కోపోద్రిక్తులయ్యారు. అదేవిధంగా గ్రామంలోని 104 వాహనం వస్తుంది కానీ కనీసం రక్త పరీక్షలు చేసేపరిస్థితి లేదని ఒక వేళ రక్త పరీక్షలు ఉంటే మందు బిళ్లలు ఉండవు సమావేశాలలో మాత్రం అవి చేస్తాం ఇవి చేస్తామంటూ చెబుతారు ఇలాంటి మాటలు చెప్పవద్దని మండిపడ్డారు. ఈవోపీఆర్డీ వి సుజాత, గ్రామకార్యదర్శి అబ్దుల్ ఖాదర్ జిలాని కలుకలుగ జేసుకుని సర్పంచ్‌కు, గ్రామస్తులకు సర్ది చెప్పారు. దీంతో ఆరోగ్య సూపర్‌వైజర్ సాంబయ్య మాట్లాడకుండా ఉండడంతో గ్రామస్తులు శాంతించారు.



సర్పంచ్‌కు సర్ది చెబుతున్న కార్యదర్శి జిలాని (ఇన్‌సెట్) ఆరోగ్య శాఖ సిబ్బందిపై మండిపడుతున్న గ్రామస్తుడు

ఐకమత్యంతోనే రాజ్యాధికారం

కర్లపాలెం: దళితులందరూ ఐకమత్యంగా ఉండి రాజ్యాధికారం సాధించుకోవాలని దళిత నాయకుడు సలగల రాజశేఖర్‌బాబు తెలిపారు. బుధవారం రాత్రి రాజీవ్‌నగర్ కాలనీలో బాపట్ల నియోజకవర్గం పరిధిలోని దళిత నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ దళితులు పార్టీలకతీతంగా కలిసి కట్టుగా ఉండి అభివృద్ధి చెందాలని చెప్పారు. కార్యక్రమంలో దళిత నాయకులు జి.నాగేశ్వరరావు, మోపర్తి జాన్, దగ్గుమల్లి సుభాషణరావు, జి.ఆనందరావు, గుంపుల కన్నయ్య, పేరలి ధనుంజయ్, తాతపూడి మనోహర్ ఉన్నారు.

స్త్రీ సంక్షేమానికి సావిత్రీబాయి కృషి



సావిత్రిబాయ్‌పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పట్టణ సీఐ వినయ్‌కుమార్



ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..



సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో డి. సుబ్బారావు

పట్టణ సీఐ వినయ్‌కుమార్

బాపట్లటౌన్:

అంటరాని ప్రజలకు చదువులు నేర్పిన ఘనత సావిత్రీబాయి పూలేకు దక్కుతుందని పట్టణ సీఐ వినయ్‌కుమార్ తెలిపారు. సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని బుధవారం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని పూలే దంపతుల విగ్రహాలకు బీసీసంఘాల సమైఖ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ సీఐ వినయ్‌కుమార్ మాట్లాడుతూ స్త్రీ విద్యను నిషేధించిన రోజుల్లో స్త్రీలకు విద్యను నేర్పించేందుకు పాఠశాలను ప్రారంభించిన ఘనత సావిత్రీబాయి పూలేదే అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల సమైఖ్య కమిటీ అధ్యక్షులు ఉప్పాల మురళీ, అంకిపల్లి సాంబయ్య, గండి కోట అంకమ్మ, ఉప్పాలమురళీ, పులివర్తి శ్రీనివాసరావు, తమలపాకుల భాస్కరావు పాల్గొన్నారు.

ప్రగతిశీల మహిళాసంఘం ఆధ్వర్యంలో..

ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెదుళ్లపల్లి కొల్లా వెంకయ్యకాలనీలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. పీవోడబ్ల్యూ మండల అధ్యక్షురాలు కొండా అన్నమ్మ మాట్లాడుతూ స్త్రీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత సావిత్రిబాయిదే అన్నారు. సమావేశాల్లో ఉకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు నేటివరకు పార్లమెంట్‌లో మహిళాబిల్లును ఆమోదించిన దాఖలాలు లేవన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కూడా కల్పించలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో పీవోడబ్ల్యూ తెనాలి డివిజన్ అధ్యక్షుడు జె. కల్పన, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎం. ప్రకృతి, పట్టణ అధ్యక్షురాలు పి. లక్ష్మి పాల్గొన్నారు.

ఫోరంఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో..

ఫోరంఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. సావిత్రీబాయి పూలే దంపతుల విగ్రహాలకు ఎంపీడీవో డి. సుబ్బారావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఎంపీడీవో మాట్లాడుతూ దేశంలో తొలి సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయిపూలే అన్నారు. అంటరానితనం, కులతత్వానికి వ్యతిరేకంగా గళమెత్తిన ఘనత పూలేదే అన్నారు. నివాళులర్పించిన వారిలో ఫోరంపర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీసాయిబాబు, బడుగు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్త్రీలపై దాడులను ఎదుర్కొన్న ఏకైక స్త్రీ సావిత్రీబాయి: భాస్కర్‌గౌడ్

స్త్రీలపై జరుగుతున్న దాడులను తనదైన శైలిలో ఎదుర్కొన్న ఘనత సావిత్రీబాయి పూలే దేనని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎనుముల భాస్కర్‌గౌడ్ తెలి పారు. సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రాంగణంలో ఉన్నటువంటి ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో...

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర కార్యదర్శి కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ మహిళా చైతన్యానికి ఊపిరిలూదిన విప్లవమూర్తి సావిత్రీబాయి పూలే అన్నారు. సమాజంలో స్త్రీలపై జరుగుతున్న దాడులను సమర్థవంతంగా ఎదుర్కొన్న ఘనత ఆమెదే అన్నారు. ఈ కార్యక్రమంలో అర్జాగజేంద్రరావు, కోట ఉషారాణి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో..

ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. బీటీఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గడ్డం ఏలియా మాట్లాడుతూ స్త్రీలను విద్యాపరంగా చైతన్యపరిచేందుకు పోరాడిని ఏకై క వ్యక్తి సావిత్రీబాయి పూలే అన్నారు. ఆధునిక భారతదేశంలో మొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రీబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహిళ సభ కన్వీనర్ అడేబుజ్జి, పులివర్తి నాంచారయ్య, గుంటూరు సురేష్, ఎన్. వీరభద్రరావు, ఏపీఎం ఇనగంటి లక్ష్మి పాల్గొన్నారు.

ఏవీవీ ఉన్నత పాఠశాలలో..

ఏవీవీ ఉన్నతపాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్‌వీఆర్‌వీ ప్రసాద్ మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను నివారించడంలో సావిత్రిబాయి పూలే విశేష కృషి చేసిందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు వై.సత్యవతి, ఎం. ఉమాసుందరి, పి. నాగేశ్వరరావు, డి. బసవరాజు, జె.ఎస్. హెర్బర్ట్, టి. సుమతి, ఎ. రమాకౌసల్య పాల్గొన్నారు.

ఒలింపియాడ్ విజేతలకు అభినందన



బాపట్లటౌన్: విద్యార్థి దశనుంచే చదువుతోపాటు పట్టుదలను అలవర్చుకోవాలని శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజీఎం అంజయ్య తెలిపారు. జాతీయ ఒలింపియాడ్ కాట్ (నాలెడ్జ్ ఎసెస్మెంట్ టెస్ట్) టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి అర్హత సాధించిన విద్యార్థులను బుధవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ అప్పాజి, ప్రిన్సిపాల్ రఘునాథగుప్తా, అమర్‌నాథ్, డీన్ పోతురాజు పాల్గొన్నారు.

చంద్రన్న విద్యాజ్యోతి స్టడీ మెటీరియల్ అందజేత

చందోలు(పిట్టలవానిపాలెం): పదో తరగతి పరీక్షా ఫలితాలలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని జెడ్పీటీసీ సభ్యులు చిరసాని నారపరెడ్డి తెలిపారు. మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం 84 మంది పదోతరగతి విద్యార్థులకు చంద్రన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. పదో తరగతిలో మండల స్థాయిలో అత్యధిక మార్కులు పొందిన విద్యార్థికి తన తండ్రి స్వర్గీయ చిరసాని సాంబపున్నారెడ్డి జ్ఞాపకార్థం రూ.10 వేలు నగదు బహుమతిని అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీధరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు ఉన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశాలకు సుబ్బారావు ఎంపిక



బాపట్ల: జీవిత బీమా సంస్థ నుంచి వరుసగా రెండోసారి అమెరికాలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి ఎంపిక కావటం పసుపులేటి సుబ్బారావుకు అరుదైన ఘనతేనని ఎల్‌ఐసీ సీనియర్ మేనేజర్ కె.రామకృష్ణయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎల్‌ఐసీ కార్యాలయంలో సుబ్బారావును సన్మానించారు. మిలియన్ రౌండ్ టేబుల్ సమావేశానికి వరుసగా రెండుసార్లు బాపట్ల బ్రాంచి నుంచి ఏజెంట్‌ను ఎంపిక చేయటం, అందులోను పసుపులేటి సుబ్బారావు సమావేశానికి అర్హత సాధించటం గొప్ప విషయమన్నారు. ఈకార్యక్రమంలో పొన్నూరు బ్రాంచి మేనేజర్ శివశ్రీ, దేవరవీంద్రకుమార్, ఏవో వి.గోపాల్, డెవలప్మెంట్ ఆఫీసర్లు శాస్త్రీ, హరిబాబు, వెంకటేశ్వరరావు, ఏజెంట్లు సాంబయ్య, బి.చంద్రశేఖర్, అంకయ్య, జాన్‌వెస్లీ, కొల్ల శ్రీనివాసరావు, రవికిరణ్,శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు టీడీపీకి చెంపపెట్టు

- వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు



మాట్లాడుతున్న పార్టీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరావు

బాపట్ల: అధికార పార్టీ అడ్డగోలు తీర్మానాలను హైకోర్టు రద్దు చేయటం తెలుగుదేశం పార్టీకి చెంపపెట్టని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాశరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక కోన చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో నరాలశెట్టి మాట్లాడుతూ రైల్వే స్టేషన్‌కు సంబంధించిన సర్వే నెంబరు 633, ప్రభుత్వ డొంక పోరంబోకుకు సంబంధించిన సర్వేనెంబరు 576కు తేడా తెలియకుండానే నవంబర్‌లో జరిగిన కౌన్సిల్ సమావేశంలో అజెండాను పొందుపరిచారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ ఈవిషయాన్ని ప్రస్తావించటంతో తప్పు జరిగిందని అప్పటికప్పుడు 576సర్వే నెంబరుగా మార్చుకోవాలని కోరటం వారి హడవుడి నిర్ణయాలకు నిదర్శనమన్నారు. ఈ అంశాన్ని వైఎస్సార్ సీపీ కౌన్సిల్ సమావేశంలో వ్యతిరేకించినప్పటికీ అధికార బలాన్ని చూపి ఆమోదించుకున్నారని ప్రకాశరరావు పేర్కొన్నారు. ప్రజల రాకపోకలకు నిత్యం అవసరమైన రోడ్డును అసోసియేషన్లు ఇవ్వటం సరికాదని, అధికారపార్టీ కౌన్సిలర్లు ఇచ్చిన తీర్మానానికి వ్యతిరేకంగా డిసెంట్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కౌన్సిల్ తీర్మానాన్ని కార్యరూపందాల్చే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ఎమ్మెల్యే కోన రఘుపతి హైకోర్టును ఆశ్రయించగా ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు ధర్మాసనం కౌన్సిల్‌ను తప్పు బట్టిందన్నారు. ప్రభుత్వ భూములను ఇచ్చే అధికారం మున్సిపాల్టీకి లేదని, స్థలాలు ఇవ్వాల్సి వస్తే తొమ్మిదిశాఖల అధికారుల నివేదికను ఆధారం చేసుకోవాలని హైకోర్టు అభిప్రాయపడిందన్నారు. ప్రజా అవసరాలకు ఇబ్బందులు లేకుండా ఉండే స్థలాలు కేటాయిస్తే మంచిదనే అభిప్రాయంతో ఎమ్మెల్యే కోన రఘుపతి కోర్టును ఆశ్రయించినట్లు చెప్పారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు దొంతిబోయిన సీతారావిరెడ్డి, మున్సిపల్ ప్రతిపక్షనేత షేక్.సయ్యద్‌పీర్, గొర్రుముచ్చు వెంకటేశ్వర్లు, నాయకులు జోగి రాజాబాబు, మారం రామకోటేశ్వరరావు, బీవీఎస్‌వీ. ప్రసాద్, పోలూరి వెంకన్న, సోముల రాజశేఖర్, తాతపూడి మనోహర్, కొలిక్కిలిగడ్డ చెంచయ్య పాల్గొన్నారు.

గుంటూరు | గురువారం | జనవరి | 4 | 2018 సాక్షి

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – రూ.100 గదులు
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి

గురువారం ప్రత్యేక సేవ : తిరుప్పావడ

జీజీహెచ్ వైద్యసేవలు

గుంటూరు మెడికల్
15వ నెంబరు గది–జీర్ణ కోశ వ్యాధులు
10వ నెంబరు గది– నరాల జబ్బులు
20వ నెంబరు గది– న్యూరో సర్జరీ
26వ నెంబరు గది– పిడియాట్రిక్ సర్జరీ
24వ నెంబరు గది–రక్తపరీక్షలు
12వ నెంబరు గది–అల్ట్రాసౌండ్ పరీక్షలు
2వ నెంబరు గది– ఓపీ(ఉదయం 8– 11.30 వరకు ఓపీ చీటీలు రాస్తారు)

డాక్టర్ ఆళ్ళగోపాలకృష్ణగోఖలే ఆధ్వర్యంలో డాక్టర్ పొదిలప్రసాద్ సూపర్‌స్పెషాలిటి అండ్ ట్రామాసెంటర్(కొత్తబిల్డింగ్) ఫస్ట్ ఫ్లోర్‌లో గుండె ఆపరేషన్లు(బైపాస్‌సర్జరీలు) చేయాల్సిన రోగులకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్షలు చేస్తారు. గురువారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి

–గుంటూరు మెడికల్

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం జరుగుతాయి.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన నిర్వహిస్తారు.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేస్తారు.

–ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



ఆర్టీసీ బస్సుల ఖాళీలు(03–01–18)
పాతగుంటూరు
గుంటూరు నుంచి బెంగుళూరు (లగ్జరీ)
సాయంత్రం 6.00గంటలు .సీట్లు 33 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర)
రాత్రి 9.45 గంటలు సీట్లు 37 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర)
రాత్రి 8.15 గంటలు.సీట్లు 36 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ)
రాత్రి 10.45 గంటలు. సీట్లు 39 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)
రాత్రి 10.45 గంటలు .సీట్లు 0 ఖాళీలు
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా)
రాత్రి 11.15 గంటలు సీట్లు 41 ఖాళీలు
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ)
రాత్రి 8.30 గంటలుసీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)
రాత్రి 10.30 గంటలు.సీట్లు 31 ఖాళీలు
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ)
సాయంత్రం 6.45 గంటలు.సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)
రాత్రి 9.45 గంటలు.సీట్లు 32 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ)
రాత్రి 9.45 గంటలు.సీట్లు 34 ఖాళీలు
గుంటూరు నుంచి తిరుపతి (సూపర్ లగ్జరీ)
రాత్రి 10.15 గంటలు,సీట్లు 33 ఖాళీలు

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.30	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	08.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ఎయిరిండియా	12.35	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.20	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

సాగునీటి సమాచారం



దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు సీతానగరం వద్ద బుధవారం 1,016 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 720, బ్యాంక్ కెనాల్‌కు 96, నిజాంపట్నం కాలువకు 51 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం 540.50 అడుగుల వద్ద ఉంది. ఇది 189.3710 టీఎంసీలకు సమానం. సాగర్ జలాశయం నుంచి కుడి కాలువకు 9,072 ఎడమకాలువకు 7,089, ఎస్ఎల్‌బీసీకి 2,200, లాసెస్ 147 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. దీంతో సాగర్ జలాశయం నుంచి మొత్తం ఔట్‌ఫ్లోగా 18,508 క్యూసెక్కుల నీరు విడుదలవుతోంది. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 2,479 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం జలాశయానికి నీటి మట్టం 869.70 అడుగులు వద్ద ఉంది. ఇది 140.3100 టీఎంసీలకు సమానం.

నిమ్మకాయల ధరలు

తెనాలిటౌన్: తెనాలి మార్కెట్‌లో బుధవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.450 గరిష్ట ధర రూ.700 మోడల్ ధర రూ.550 పలికింది.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	08	సొర	8, 12
వంకాయ	20, 24	పొట్ల	18,20
బెండ	24	పెద్ద చిక్కుళ్లు	34, 46
మిర్చి	22, 24	చామ	35
కాకర	28, 38	కంద	30
బీర	28	బీట్‌రూట్	25
క్యాలీఫ్లవర్	15, 20	కీర	18
క్యాబేజి	15	ఫ్రెంచిబీన్స్	40
క్యారెట్	49	క్యాప్సికం	45
దొండ	17, 28	అల్లం	44
బంగాళదుంప	16	మునగ(ఒకటి)	10,15
ఉల్లిపాయలు	42, 44	చిలగడ దుంప	20, 28
గోరుచిక్కుళ్లు	26	పండుమిర్చి	35
దోస	22		

–కొరిటెపాటు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	89, 96, 106
చికెన్ విత్ స్కిన్	:	172
చికెన్ స్కిన్‌లెస్	:	182

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.75

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

31.8°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్మ్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్




హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

పోలీసు పహారాలో పెదగొట్టిపాడు

- కొనసాగుతున్న పికెట్లు
- గ్రామంలో అర్బన్ ఎస్పీ విజయారావు పర్యటన
- పోలీసు అధికారులకు పలు సూచనలు



గ్రామంలో కొనసాగుతున్న పోలీస్ పికెట్



గ్రామంలో పర్యటిస్తున్న అర్బన్ ఎస్పీ సీహెచ్ విజయారావు

పెదగొట్టిపాడు (ప్రత్తిపాడు):

పెదగొట్టిపాడులో ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. రెండు రోజులుగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితులతో ఘర్షణ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. జిల్లా కలెక్టర్, అర్బన్ ఎస్పీలు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిరంతరం స్థానిక పోలీసుల్ని అప్రమత్తం చేస్తూ శాంతిభద్రతల్ని పర్యవేక్షిస్తుండటంతో గ్రామంలో పరిస్థితులు సర్దుకుంటున్నాయి. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పహారా కాస్తున్నారు. పరిస్థితులు పూర్తిగా సద్దుమణిగే వరకు గ్రామంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పోలీసులు చెబుతున్నారు. యథావిధిగా మూడు ప్రదేశాల్లో పికెట్లు, మూవింగ్ టీంలు, చెక్‌పోస్టుల తనిఖీలు కొనసాగుతున్నాయి.

అర్బన్ ఎస్పీ పర్యటన

జిల్లా అర్బన్ ఎస్పీ సీహెచ్. విజయారావు బుధవారం సాయంత్రం పెదగొట్టిపాడులో పర్యటించారు. ప్రధాన రహదారితో పాటు దళితవాడలో కాలినడకన తిరుగుతూ పరిస్థితుల్ని పరిశీలించారు. పోలీసు అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దళితవాడకు చెందిన కొందరు విద్యార్థులు పాఠశాలలో తమను ఇబ్బందులు పెడుతున్నారని ఎస్పీకి చెప్పారు. పాఠశాలకు వెళ్లి విచారించాలని తహసీల్దార్ బీజీఎస్ ప్రసాదరావుకు ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థిని కాపాడిన మత్స్యకారులు



చికిత్స పొందుతున్న సహదేవుడు

బాపట్ల: సూర్యలంక సముద్ర తీరంలో స్నానాలకు వచ్చిన తెలంగాణ రాష్ట్రం వనపర్తిలోని నవ భారతి టీటీసీ కళాశాల విద్యార్థి బుధవారం గల్లంతవ్వగా, మత్స్యకారులు రక్షించారు. కళాశాల నుంచి బుధవారం 60 మంది విద్యార్థులు స్నానాలు చేసేందుకు రాగా, వారిలో సహదేవుడు ఆలల్లో చిక్కుకున్నాడు. మత్స్యకారులు రక్షించారు. నీళ్లు బాగా తాగడంతో 108లో బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రమాదం లేదని నిర్ధారించారు. ఎస్ఐ రవికృష్ణ, సీఐ చిట్టెం కోటేశ్వరరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

రెంటచింతల: స్థానిక అంకమ్మనగర్ కాలనీకి చెందిన ఓ మహిళతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు అత్యాచారయత్నం చేసిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాదాల కోటేశ్వరరావు బుధవారం తెలిపారు. కాలనీకి చెందిన ఎం.వెంకట కోటయ్య అదే కాలనీకి చెందిన మహిళతో అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారయత్నం చేయడంతో పాటు అడ్డొచ్చిన మహిళలపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశాడు. దీంతో వారంతా పెద్దసంఖ్యలో పోలీసుస్టేషన్‌కు చేరుకుని కోటయ్యపై పలు ఆరోపణలు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

యువకుడి అనుమానాస్పద మృతి

పోలీసులకు తల్లి ఫిర్యాదు



మృతుడు వీరబాబు

లింగంగుంట్ల(పెదకూరపాడు): యువకుడి మృతిపై తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో డిసెంబర్ 28న ఎస్సీ కాలనీకి సారెకుక్క వీరబాబు(18) ఇంటిలో చీరతో ఉరి వేసుకొని మృతి చెందాడు. బంధువులు, గ్రామస్తులు డిసెంబర్ 29న మృతదేహాన్ని క్రైస్తవ సంప్రదాయం ప్రకారం పూడ్చి వేశారు. అయితే, తన కుమారుడు మృతి వెనుక ప్రేమ వ్యవహారం ఉందని, దీనిపై విచారణ చేయాలని తల్లి శాంతకుమారి ఈనెల 2న పెదకూరపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ గవిని నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నతాధికారులు ఆదేశాలు ప్రకారం మృతదేహాన్ని వెలికి తీస్తామని ఆయన తెలిపారు.

డయల్ 100కు 722 కాల్స్

–అర్బన్ ఎస్పీ సీహెచ్. విజయారావు

గుంటూరు: డయల్ 100కు కాల్స్ వచ్చిన వెంటనే నిమిషాల వ్యవధిలో సిబ్బంది స్పందించి సేవలు అందిస్తున్నారని అర్బన్ ఎస్పీ సీహెచ్. విజయారావు బుధవారం తెలిపారు. నెల రోజుల వ్యవధిలో 722 కాల్స్ వచ్చాయని, వాటిలో 59 కాల్స్ నుంచి సమాచారంతో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. అధికంగా రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన కాల్స్ వచ్చాయని వివరించారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. డయల్ 100 సెంటర్‌ను అదనపు ఎస్పీ వై.టి. నాయుడు పర్యవేక్షిస్తున్నారని ఆయన తెలిపారు.పోలీసుల సేవల్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

వెబ్ డిజైనర్‌ను అరెస్టు చేయాలని వారెంట్


గుంటూరు:

వినియోగదారుల ఫోరం ఆదేశాలు బేఖాతరు చేసిన వెబ్ డిజైనర్‌ను వెంటనే అరెస్టు చేయాలంటూ నాన్ బెయిలబుల్ వారెంటు జారీ చేస్తూ ఫోరం చైర్మన్ బి.రామారావు బుధవారం ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే... వినియోగదారుల సంక్షేమ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు డి.వి. లక్ష్మీనారాయణ కొద్ది నెలల కిందట బ్రాడీపేట 2వ లైనులోని వెబ్ డిజైనింగ్ సంస్థ యజమాని టి.నాగభూషణంను కలిశారు. వెబ్‌సైట్‌లో పేరు నమోదు, డేటా అప్‌లోడింగ్‌తో పాటు దాని నిర్వహణ కోసం రూ. 4500 చెల్లించారు. మూడు నెలల గడిచినా డేటాను అప్‌లోడు చేయకపోగా నాగభూషణం నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. దీంతో గతేడాది అక్టోబర్‌లో లక్ష్మీనారాయణ వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించడంతో నష్టపరిహారంగా రూ.8300 ఇవ్వాలని తీర్మానం చేశారు. నిర్దేశించిన గడువులోగా డబ్బు ఇవ్వకపోగా, నాగభూషణం బుధవారం కూడా ఫోరానికి హాజరు కాలేదు. దీన్ని తప్పుబడుతూ అతడ్ని అరెస్టు చేయాలంటూ చైర్మన్ బి.రామారావుతోపాటు మహిళా సభ్యురాలు టి.సునీతతో కూడిన బెంచ్ నాన్ బెయిలబుల్ వారెంటును జారీ చేశారు.

టీడీపీ నేతల ఆగడం



టీడీపీ నాయకులు చింపిన బస్టాండ్ సెంటర్‌లోని బ్యానర్



చెరువులో కాల్చివేసిన బ్యానర్లు



ఘర్షణలో గాయపడిన శ్రీనివాసరావు

- వైఎస్సార్ సీపీ బ్యానర్లు చింపి దహనం
- గాయపడిన కార్యకర్త

పిడుగురాళ్ల రూరల్: వైఎస్సార్ సీపీ నాయకులపై, కార్యకర్తలపై టీడీపీ నేతలు దాడులు చేసి గాయపరిచిన సంఘటన మండలంలోని జూలకల్లు గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గ్రామంలోని టీస్టాల్ సెంటర్, బస్టాండ్ సెంటర్, స్తూపం సెంటర్, బ్రహ్మంగారి గుడి సెంటర్లలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్యానర్లను ఏర్పాటు చేశారు. వీటిని కొందరు టీడీపీ నాయకులు చించి వాటిని చెరువులో తగులబెట్టారు. అంతటితో ఆగకుండా బ్యానర్లను చించినవారు ఎవరని గ్రామంలో ఆరా తీస్తున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త పగడాల శ్రీనివాసరావుపై టీడీపీ నాయకులైన పోట్ల కోటేశ్వరరావు, సాంబశివరావు, నంబూరి సైదులు, మారాజు గోవిందరాజు, వారి అనుచరులు కొందరు దాడి చేసి తల పగులకొట్టారు. విషయాన్ని తెలుసుకున్న వైఎస్సార్ సీపీ నాయకులు సెంటర్‌కు రాగా అక్కడున్న టీడీపీ నాయకులు వీరితో ఘర్షణ పడ్డారు. పోలీసులకు స్థానికులు సమాచారం అందించగా.. రూరల్ సీఐ సుబ్బారావు సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాల్ని అక్కడి నుంచి పంపించారు. పగడాల శ్రీనివాసరావు పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేశారు. అతడ్ని గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా టీడీపీ నాయకులే తిరిగి మళ్లీ వైఎస్సార్ సీపీ నాయకులపై కేసులు నమోదు చేసేందుకు పోలీసులపై ఒత్తిడి తీసుకురావడం గమనార్హం.

మాదిగలను మోసం చేస్తున్న ప్రభుత్వం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

గుంటూరు వెస్ట్: వర్గీకరణ చేపట్టకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం మాదిగల్ని దారుణంగా మోసం చేస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ వంగ్రి ఏసుబాబు మాదిగ విమర్శించారు. కృష్ణ మాదిగ అరెస్ట్‌కు నిరసనగా బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఈనెల 5 వరకు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణ మాదిగను అరెస్ట్ చేసిన తెలంగాణ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు దావులూరి కుమారస్వామి, గండి కోటేశ్వరరావు, టి.చంటి, కనుమంచి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

బీటెక్ విద్యార్థి మృతదేహం లభ్యం

మాచర్ల: పట్టణ శివారులోని ఎన్ఎస్పీ కాలువలో కొట్టుకుపోయిన బీటెక్ విద్యార్థి మృతదేహం ఎట్టకేలకు లభ్యమైంది. గుంటక యశ్వంత్ రెడ్డి(20) నాలుగు రోజుల కిందట స్నేహితులతో కలసి ఈతకి వెళ్లి సెల్ఫీ దిగుతూ ప్రమాదవశాత్తు కాల్వలో కొట్టుకుపోయాడు. బుగ్గ వాగు డ్యాంలో బుధవారం మృతదేహాన్ని గుర్తించారు. అర్బన్ సీఐ సాంబశివరావు ఆధ్వర్యంలో పంచనామా నిర్వహించి అనంతరం అక్కడే ఖననం చేశారు. పలువురు ప్రముఖులు యశ్వంత్ రెడ్డి భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.



ప్రయాణికులను నిలువునా దోచుకునేందుకు ప్రైవేట్ ట్రావెల్స్ సిద్ధమయ్యాయి. సంక్రాంతి నేపథ్యంలో హైదరాబాద్ టికెట్ల ధరలను ఇష్టారాజ్యంగా పెంచేశాయి. అడ్డగోలుగా డబ్బులు దండుకుంటున్నాయి. వీటిని నియంత్రించాల్సిన అధికారులు చోద్యం చూస్తుండడంతో ప్రయాణికుల జేబుకు చిల్లు పడుతోంది.

- ప్రైవేట్ బస్ ట్రావెల్స్ నిలువు దోపిడీ
- సంక్రాంతి నేపథ్యంలో ఇష్టారాజ్యంగా చార్జీలు పెంచిన వైనం
- ఒక్కో టికెట్‌పై అదనంగా రూ.400 నుంచి రూ.1000 వరకు వసూలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

హైధరబాదుడు

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు..

బస్సులు	ప్రస్తుత ధర రూ.	సంక్రాంతి ముందు, తర్వాత ధర రూ.
నాన్‌ఏసీ	400	900–1500
నాన్ ఏసీ స్లీపర్	600	950–1000
ఏసీ	500–700	1,150
స్లీపర్ ఏసీ	950	1300/1800

హైదరాబాద్ నుంచి గుంటూరుకు..

బస్సులు	ప్రస్తుత ధర రూ.	సంక్రాంతి ముందు, తర్వాత ధర రూ.
నాన్‌ఏసీ	300–500	1000
నాన్ ఏసీ స్లీపర్	800	1000
ఏసీ	500–600	1200
స్లీపర్ ఏసీ	800	1400/1800

ప్రత్తిపాడు: సాధారణంగా అయితే గుంటూరు నుంచి హైదరాబాద్‌కు నాన్ ఏసీ బస్సు రూ. 400, ఏసీ బస్సు రూ.500, స్లీపర్ ఏసీ బస్సు రూ.700 ఉంది. హైదరాబాద్ నుంచి గుంటూరుకు నాన్ ఏసీ రూ.400, ఏసీ రూ.500, స్లీపర్ ఏసీ రూ.800 ఒక్కో టికెట్ ధర ఉంటుంది. కానీ సంక్రాంతి నేపథ్యంలో ఈ టికెట్ ధరను ఆయా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అమాంతంగా పెంచేశాయి. ఒక్కో టికెట్‌పై అదనంగా రూ.400 నుంచి రూ.1000 వరకు ధర పెంచేశాయి. ఆయా ట్రావెల్స్ వారి వారి ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లలో పెంచిన ధరలను ప్రదర్శిస్తున్నాయి.

'హై' 'ధర'..

గుంటూరు నుంచి హైదరాబాద్‌కు, హైదరాబాద్ నుంచి గుంటూరుకుప్రస్తుతం ఉన్న టికెట్ ధరలు, సంక్రాంతికి ముందుకు, సంక్రాంతితర్వాత ఉన్న టికెట్ ధరల వివరాలు సుమారుగా ఇలా ఉన్నాయి.. ఒక్కో ట్రావెల్స్ ఒక్కో రకంగా వారి వారి ధరలను కొంచెం అటు ఇటుగా ఇదే విధంగా నిర్ణయించాయి.

అధికారుల తీరుపై విమర్శలు

రాష్ట్రంలోని నలుమూలల నుంచి లక్షల మంది ప్రజలు బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లో నివసిస్తుంటారు.

కొందరు స్వగ్రామాల నుంచి వెళ్లి హైదరాబాద్‌లో స్థిరపడిన వారూ ఉంటారు. తెలుగునాట పెద్ద పండుగైన సంక్రాంతికి స్వగ్రామాలకు రావడం సహజం. దీంతో సంక్రాంతి సమయంలో సగం హైదరాబాద్ ఖాళీ అవుతుంది. గుంటూరు నుంచి హైదరాబాద్‌కు వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. ఈ నేపథ్యంలో ఒక్కసారిగా ప్రజలు సంక్రాంతి సెలవులకు స్వగ్రామాలకు పయనమయ్యే అవకాశాలు ఉండటంతో ట్రావెల్స్ యాజమాన్యాలు దోపిడీకి తెరలేపాయి. అయినా అటు ప్రభుత్వం గానీ, ఇటు ప్రభుత్వ అధికార యంత్రాంగం గానీ పట్టించుకోవడం లేదు. లక్షల్లో ప్రజలు, ప్రయాణికుల నుంచి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు దోచుకుంటున్నా కిక్కురుమనడం లేదు. దీనిపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గుంటూరు వాసి మృతి

- ఖమ్మంజిల్లా అశ్వాపురంలో రోడ్డు ప్రమాదం
- వ్యానులో నుంచి పైపులు దించుతుండగా ఢీకొన్న లారీ




ఘటనా స్థలంలో భాగ్యారావు మృతదేహం ఇన్‌సెట్‌లో ఫైల్

అశ్వాపురం: ఖమ్మం జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా వాసి దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే.. అశ్వాపురం మండలంలో బీఎస్ఎన్ఎల్ కేబుల్ లైన్ పనులు జరుగుతున్నాయి. గుంటూరు నుంచి రెండు డీసీఎం వాహనాలు పైపుల లోడుతో వచ్చాయి. మణుగూరుకొత్తగూడెం ప్రధాన రహదారి వెంబడి మొండికుంట వైపున ఆగాయి. పైపులను కూలీలు కిందికి దించుతున్నారు. మణుగూరు నుంచి బొగ్గు లారీ వాయు వేగంతో దూసుకొచ్చింది. ఆ రెండు డీసీఎంలను వెనుక నుంచి ఢీకొంది. అవి అదుపుతప్పి ముందుకు వెళ్లాయి. వాటి టైర్ల కింద పడిపోవడంతో కూలీ శివరాత్రి గోపయ్య (45), గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం యనమదల గ్రామానికి చెందిన డీసీఎం డ్రైవర్ తోడేటి భాగ్యారావు(25) అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన మరో కూలీ సన్యాసిపేట కనకారావు(46) ఆస్పత్రిలో ప్రాణాలొదిలాడు. తీవ్రంగా గాయపడిన మరో ఆరుగురు భద్రాచలం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అశ్వాపురం సీఐ అల్లం నరేందర్, ఎస్ఐలు ఎల్.రవీందర్, బి.రాంజీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విధికి కన్ను కుట్టి..

యనమదల (ప్రత్తిపాడు): రెండేళ్ల క్రితం ఆ యువకుడికి వివాహమైంది. అన్యోన్యంగా దాంపత్య జీవితాన్ని కొనసాగిస్తున్న వీరికి ఏడాది కిందట పండంటి పాప జన్మించింది. ఆనందంగా సాగుతున్న వీరిపై విధికి కన్ను కుట్టినట్లుంది. వెళ్లొస్తానని చెప్పి ఇంటి నుంచి బయల్దేరిన వ్యక్తి ప్రమాదవశాత్తు కానరాని లోకాలకు వెళ్లిన విషాద ఘటన మండలంలో చోటుచేసుకుంది. ప్రత్తిపాడు మండలం యనమదల రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన తోడేటి కృపారావుకు ముగ్గురు సంతానం. వారిలో పెద్ద వాడైన తోడేటి భాగ్యారావు (25)కు సుమారు రెండేళ్ల కిందట తెనాలికి చెందిన సత్యవతితో వివాహమైంది. ఏడాది కింద పాప జన్మించింది. భాగ్యారావు డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం గుంటూరు నుంచి మణుగూరుకు వెళ్లిన భాగ్యారావు బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యాడు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

ప్లాట్లు.. తూట్లు

సాక్షి, అమరావతి బ్యూరో: రాజధాని నిర్మాణం నిమిత్తం తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల పరిధిలోని 29 గ్రామాలకు చెందిన రైతుల భూములను భూ సమీకరణలో తీసుకున్నారు. అందుకు బదులుగా.. రైతులకు అభివృద్ధి చేసిన స్థలాలు కేటాయించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల పరిధిలోనే లేఅవుట్లను రూపొందించారు. రైతుల అభీష్టం మేరకు ప్లాట్ల విస్తీర్ణం ఎంత ఉండాలన్నది నిర్ణయించారు. ఆ మేరకు 9.18 (ఎ), 9.18 (బి) దరఖాస్తులు రైతుల నుంచి తీసుకున్నారు. వాటి ఆధారంగా వారికి లాటరీ ద్వారా అధికారులు స్థలాలు కేటాయించారు.

మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా మార్పులు

తమ వాటాకు సరిపడేలా ఎంత విస్తీర్ణం గల స్థలాలు, ఎన్ని కావాలో కోరుకునే అవకాశం రైతులకు ఇచ్చిన సీఆర్డీఏ అధికారులు ఇప్పుడు మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా అంటూ ప్లేటు ఫిరాయించారు. అదేమంటే.. ప్లాన్‌లో రహదారుల ప్రణాళిక, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అనుగుణంగా ప్లాట్లు కేటాయించే ప్రాంతం, ఆకృతిలో మార్పులు ఉంటాయని స్పష్టం చేస్తున్నారు.

ఉదాహరణకు..

నాలుగు ఎకరాల భూమి ఇచ్చిన రైతుకు నివాస ప్రాంతంలో 4వేల గజాల స్థలం వస్తుంది. అది ఒకే స్థలంగా తీసుకోవచ్చు. లేదంటే వెయ్యి గజాల స్థలాలు రెండు, 500 గజాల స్థలాలు రెండు, 250 గజాల స్థలాలు నాలుగు.. ఇలా వేర్వేరు వైశాల్యాలున్నవి తీసుకోవచ్చు. ఆ మేరకు ప్రస్తుతం రాజధానిలో రైతులకు కేటాయించిన ప్లాట్ల విస్తీర్ణం ఉండటం లేదు. ప్లాట్ల విస్తీర్ణం (పొడవు, వెడల్పు)లో భారీ తేడాలు చూపిస్తున్నారు. లేఅవుట్ల అభివృద్ధి పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ప్లాట్ల సైజులు మార్చేశారు. రైతులు కోరుకున్న విధంగా మార్క్‌చేస్తే ప్రణాళిక ప్రకారం రహదారులను ఏర్పాటు చేయలేమని సీఆర్డీఏ అధికారులకు స్పష్టం చేశారు. ఆ తర్వాత సీఆర్డీఏ అధికారుల ఆదేశం మేరకు ప్లాట్ల విస్తీర్ణంలో మార్పులు చేసినట్లు తెలుస్తోంది.

90శాతానికిపైగా మార్పులు

తుళ్లూరు మండలంలోని తుళ్లూరు, మందడం, శాఖమూరు గ్రామాల్లో రైతులకు కేటాయించిన ప్లాట్ల సైజుల్లో 90 శాతానికిపైగా మార్పులు చోటుచేసుకున్నాయి. చాలా ప్లాట్ల వెడల్పు తగ్గించి పొడవు పెంచి కేటాయిస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే.. అంతే అన్న సమాధానం అధికారుల నుంచి వస్తోందని రైతులు వాపోతున్నారు.

ప్రజా సేవలో పారదర్శకత కీలకం

కలెక్టర్ కోన శశిధర్



లక్ష్మీపురం సెంటర్‌లో నూతనంగా నిర్మించిన బస్‌బేను పరిశీలించిన కలెక్టర్ కోన శశిధర్, కమిషనర్ అనురాధ, అధికారులు

గుంటూరు వెస్ట్: ప్రజలకు సంబంధించిన అన్ని సేవల్లోనూ పారదర్శకత పాటించాల్సిందేనని జిల్లా కలెక్టర్ కోన శశిధర్ స్పష్టం చేశారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ షిప్ కంప్యూటరైజ్డ్ ఆన్‌లైన్ డ్రా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత పెట్రోలియం, హెచ్‌పీ గ్యాస్‌లకు సంబంధించి ఆన్‌లైన్ డ్రా ద్వారా డీలర్లను ఎంపికచేయడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి ప్రసంగించారు. కంపెనీ ప్రతినిధులు అభ్యర్థులకు ఆన్‌లైన్ విధానాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ కంప్యూటర్ బటన్ ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేశారు. రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో మొత్తం 21 మంది డీలర్లను, ఒక మెయిన్ డీలర్‌ను ఎంపిక చేయనున్నారు. జాయింట్ కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా సరఫరాల అధికారి ఇ.చిట్టిబాబు, హెచ్‌పీసీఎల్ డీజీఎం అమిత్ ఖాద్రి, డీఓసీఎల్ డీజీఎం మీరా నాయర్ పాల్గొన్నారు.

అత్యుత్తమ సౌకర్యాలతో ఈ– బస్‌బే

నగరంపాలెం: దేశంలోనే ఎక్కడా లేని విధంగా అత్యుత్తమ సౌకర్యాలతో ఈ బస్‌బే నిర్మాణం ఉందని జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి కోన శశిధర్ తెలిపారు. బుధవారం లక్ష్మీపురం సెంటరులో పీపీపీ పద్ధతిలో పైలట్ ప్రాజెక్టు కింద నిర్మించిన ఈ బస్ బేను నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా అనురాధతో కలిసి శశిధర్ పరిశీలించారు. బస్ బే లోపల, వెలుపల, మరుగుదొడ్లు తనిఖీ చేశారు. ప్రయాణికులకు అందించే సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.







పుస్తక మహోత్సవంలో పాఠకుల సందడి

పుస్తక మహోత్సవంలో నేడు

- సాయంత్రం 4 గంటలకు గాంధీనగర్ ప్రెస్‌క్లబ్ నుంచి పుస్తకప్రియుల పాదయాత్ర ప్రారంభమవుతుంది. దీనిని మంత్రి భూమా అఖిలప్రియ ప్రారంభిస్తారు.
- సాయంత్రం 6.30 గంటలకు డాక్టర్ బీవీ పట్టాభిరామ్ టాక్‌షో జరుగుతుంది.
- రాత్రి 8 గంటలకు 'సోర్స్ ఆఫ్ హిస్టరీ ఆఫ్ తెలుగ్స్' పుస్తకావిష్కరణ సీవీ సాహిత్య వేదికపై జరుగుతుంది. దీనికి ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు.

- వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ)

అరుదైన స్టాల్స్

ఇవిగో..



పుస్తకం.. విజ్ఞాన భాండాగారం. అయితే, మీ అభిరుచులకు తగ్గ పుస్తకం వెతికి ఆ భాండాగారం మీ సొంతం కావాలంటే మాత్రం కాస్త నిరీక్షించాలి. శోధించి సాధించాలి. విజయవాడ పుస్తక మహోత్సవంలో అంత నిరీక్షణ అవసరం లేదు. ఎందుకంటే కొంతమంది అభిరుచులకు తగ్గ పుస్తకాలు ఇక్కడ కొన్ని స్టాల్స్‌లో మాత్రమే లభిస్తున్నాయి. అవేంటో తెలుసుకోండి. మీ నిరీక్షణకు కళ్లెంవేసి విజ్ఞానమాల ధరించండి.

– విజయవాడ కల్చరల్

పనిచేస్తూ.. చదువుకుంటూ



కారణాంతరాల వల్ల చదువు మధ్యలో మానేసిన వారికి విద్యా సౌకర్యం కలిగించాలనే ఆశయంతో ఇందిరాగాంధీ సార్వత్రిక విద్యాలయం (ఇగ్నో) పనిచేస్తోంది. పనిచేస్తూ చదువుకోవడం ఈ సంస్థ లక్ష్యం. డిగ్రీ చదువుతో పాటు ఖాళీ సమయంలో వృత్తివిద్యను అభ్యసించవచ్చు. ప్రతి ఆదివారం కేబీఎన్ కాలేజీలో స్టడీ క్లాసులు నిర్వహిస్తారు. పదో తరగతి లేదా ఇంటర్ పాస్ అయ్యి ఉండాలి. ఈ కేంద్రం జారీచేసిన సర్టిఫికెట్‌కు గుర్తింపు ఉంటుంది. వృత్తివిద్యకు సంబంధించిన కోర్సుల లో శిక్షణ ఉంటుంది. వీటితో పాటు డిగ్రీ, పీజీలో వివిధ శాఖలకు సంబంధించిన కోర్సులూ చదువుకోవచ్చు. వివరాలకు 0866–2565253 సంప్రదించవచ్చు.

విశ్వనాథ సాహిత్యమంతా ఒకచోట



జ్ఞానపీఠ్ పురస్కారం పొందిన విజయవాడవాసి విశ్వనాథ సత్యనారాయణ. ఆయన సాహిత్య జీవితంలో లక్షకుపైగా పేజీలు రాశారంటారు. ఆధునిక సాహిత్యం నుంచి ప్రాచీన సాహిత్యం వరకూ ఆయన అనేక పుస్తకాలను రచించారు. ఎంతో విలువైన విశ్వనాథ సంపూర్ణ సాహిత్యమంతా ఒకేచోట దొరుకుతుంది. విడిగానూ, సెట్‌గానూ పొందవచ్చు. ఏకవీర, రామాయణ కల్పవృక్షంతో కలిపి నవలు, కథలు, తదితరాలు లభ్యమవుతాయి.

శ్రీశ్రీ సాహిత్యనిధి



శ్రీశ్రీ సాహిత్య నిధి ఈ స్టాల్‌ను నిర్వహిస్తోంది. బాధ్యుడు శింగంపల్లి అశోక్‌కుమార్. శ్రీశ్రీపై వచ్చిన పుస్తకాలు, ఆయన రచించిన పుస్తకాలు ఇక్కడ లభ్యమవుతాయి. ప్రతినెలా విడుదలచేసే శ్రీశ్రీ బులిటెన్ కూడా ఇక్కడ ఉంది. దాదాపు వంద పుస్తకాలు చూడవచ్చు.

అరుణతార అదిగో..



విప్లవ రచయితల సంఘం అరుణతార స్టాల్‌ను నిర్వహిస్తోంది. ప్రజా ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, కార్మికుల పోరాటాలు, పోరాట సమయంలో సాధించిన విషయాలు, అపజయాలకు సంబంధిన సాహిత్యం దొరుకుతుంది. విరసం నెల వారీ ప్రతిక అరుణతార పేరుతో ఈ స్టాల్ నడుస్తోంది. విరసం సాహిత్యంతా దాదాపు లభ్యమవుతుంది.

సాహితీ ప్రపంచంలో అతివలు కీలకం

రచయిత్రి ఓల్గా



మాట్లాడుతున్న రచయిత్రి ఓల్గా

విజయవాడ కల్చరల్: సాహితీ ప్రపంచంలో స్త్రీలు కీలకపాత్ర పోషిస్తున్నారని రచయిత్రి ఓల్గా అన్నారు. పుస్తక మహోత్సవంలోని సీవీ సాహిత్య వేదికపై బుధవారం 'సాహితీ సృజనలో స్త్రీలు' అంశంపై సాహితీ సమావేశం నిర్వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న ఓల్గా మాట్లాడుతూ స్త్రీలను, సాహిత్యాన్ని వేర్వేరుగా చూడలేమన్నారు. స్త్రీ వాద రచయిత్రి పి.సత్యవతి సభకు అధ్యక్షత వహించారు. సాహితీవేత్తలు కేఎస్ మల్లీశ్వరి, షాజహానా, విమల, చంద్రలత మాట్లాడారు.

అనువాదాలతోనే తెలుగు వికాసం : యార్లగడ్డ



పుస్తకావిష్కరణలో యార్లగడ్డ తదితరులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): తెలుగు సాహిత్యాన్ని జాతీయ, అంతర్జాతీయ భాషల్లోకి అనువదించినప్పుడే తెలుగు మరింత వికసిస్తుందని మాజీ ఎంపీ, ప్రముఖ సాహితీవేత్త యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ అన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ ముద్రించిన తెలుగు భాష–చరిత్ర, శతవసంతాల తెలుగు కథ, మహాభారత చరిత్రము, విశ్వకథా శతకం పుస్తకావిష్కరణలు సీవీ సాహిత్య వేదికపై బుధవారం రాత్రి జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాలను ఆవిష్కరించారు. పుస్తక రచయిత, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆచార్య వెలమల సిమ్మన్న, విశాలాంధ్ర విజ్ఞాన సమితి చైర్మన్ ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రసంగించగా, సభకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. లయోల కళాశాల తెలుగు విభాగాధిపతి గుమ్మా సాంబశివరావు పాల్గొన్నారు.

పిల్లల పెంపకం ఒక కళ : యండమూరి



పుస్తకావిష్కరణలో యండమూరి, కొల్లు తదితరులు

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): పిల్లల పెంపకం ఒక కళ అని సుప్రసిద్ధ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. యండమూరి వీరేంద్రనాథ్, ప్రముఖ చిన్న పిల్లల సైకియాట్రిస్ట్ విశాల్ ఇండ్ల రచించిన 'టీన్స్, పిల్లల పెంపకం ఒక కళ' పుస్తకాన్ని నవసాహితీ బుక్‌హౌస్ ప్రచురించింది. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పుస్తక మహోత్సవ ప్రాంగణంలోని సీవీ సాహిత్య వేదికపై బుధవారం రాత్రి జరిగింది. మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. యండమూరి వీరేంద్రనాథ్ మాట్లాడుతూ పిల్లల పెంపకం, ఎదురవుతున్న సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పుస్తకంలో పొందుపరిచామన్నారు. యండమూరి వీరేంద్రనాథ్ వంటి ప్రముఖులు పిల్లల పెంపకంపై పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఇండ్ల రామసుబ్బారెడ్డి సభకు అధ్యక్షత వహించగా, డాక్టర్ విశాల్ ప్రసంగించారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీడ వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయిండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరపున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

• జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

• ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

• పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

• రాఖీ బంధం



• ఆప్యాయ పలకరింత




చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..!

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అ



పాలు ప

నాలుగేళ్ల పాలన

నలిగిపోతున్న రైతన్న

అప్పుల కుప్పే తోడన్నా..

పాడి బతుకుకు దిక్కు లేదన్నా..

జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..

అంటున్న.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..

శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..

జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్ర


మంచిరోజులొస్తాయ్..


చల్లగుండు బేటా!


అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్


జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

భిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి




గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ల్లో... ాంగిస్తా!


మెరిసిన సంతోషం

రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



జాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.


ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత

EDUCATION

ఇంటర్ పాస్ / డిగ్రీ ఫెయిల్ (Dis)తో One Sitting 2½ సంగలో Jan-2018 కే B.Sc, B.Com, B.Tech, B.A Elg : for Govt Jobs శ్రీ సత్యసూర్య 4/18 బ్రాడీపేట, గుంటూరు 9346446079

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్సిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆధరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్ సెంటర్,కెరెర్ డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-691]

■జనవరి 18 డిగ్రీ(Dis)తో ఆంధ్రా యూనివర్శిటీ OneSitting/పూర్వవిద్యలేకుండా 2 1/2 సంగాల B.Sc, B.Com, BA, B.Techలను ఒకే సంగాలో ఇంటర్,10thలనుపాస్‌తో పొందుటకై.9346446079 [G-676338]

REALESTATE

FLAT FOR SALE

■గుంటూరు విద్యానగర్ 1వ లైను Extenలో వైశ్యా బ్యాంక్ కాలని 3వ లైన్‌లో నూతన Super లగ్జరి 3BHK 3FLATS(1212) Sft తూర్పు ఫేసింగ్ అమ్మకమునకు కలదు. Ph: 77026 88899 [G-682]

■గుంటూరు ఇన్నర్ రింగ్‌రోడ్డు భాష్యం స్కూల్ ప్రక్కన 1250Sft గల 2BHK ఫ్లాట్స్ 100% వాస్తు కలిగినది. Bank లోన్ సౌకర్యం మరియు తియ్యని గ్రౌండ్ వాటర్ సౌకర్యం కలదు. శ్రీ మానస బిల్డర్స్ అండ్ డెవలపర్స్. Ph: 9346441024 [G-661]

■గుంటూరుసిటీ గోరంట్ల హోసన్నామందిర్ దగ్గర 2BHK,3BHKఫ్లాట్స్SFT-Rs.3600లకే &గుంటూరు బస్టాండ్ నుండి 2KM దూరంలో 2BHK ఫ్లాట్స్ SFT2700లకేలోనుసౌకర్యంకలదు.9553771089 [G-676392]

LAND FOR SALE

■గుంటూరు సిటీ నందు పొన్నూరురోడ్డులో శ్రీచైతన్య జూనియర్ కాలేజీ ఎదురు మెయిన్‌రోడ్ ఫేసింగ్ గల కమర్షియల్ స్థలం 1016 చ.గ. ఆటోమొబైల్ షోరూమ్‌కు, షాపింగ్‌కాంప్లెక్స్‌లకు,ఇతర వ్యాపార సముదాయాలకు ఉపయోగపడే స్థలం అమ్మకమునకు కలదు. 8అ॥కాంక్రీట్ వాల్ ప్రహరి, 3ఫేస్ కరెంట్, బోరు, డ్రైనేజ్‌ఫిల్లింగ్, ర్యాంపులు, గేటుతో సహ అమ్మబడును✆ 9394102664 [G-676404]

TOLET

■గుంటూరు వికాస్‌నగర్ 3వలైను అడ్డరోడ్ దగ్గర శ్రీవెంకట రెసిడెన్సీలో 3బెడ్‌రూమ్ ఫ్లాట్‌నెం.306 అన్ని వసతులతో సహ అద్దెకు ఇవ్వబడును✆ 8106070419,9866049007 [G-676412]

■గుంటూరు సంపత్ నగర్ శివాలయం వెనుక ఉన్న వీధిలో 2BHK ఇల్లు అద్దెకు గలదు. సంప్రదించండి 9490450764 [C-699296]

LEASE WANTED

■స్పోర్ట్స్ అకాడమి నిమిత్తము పలకలూరు రోడ్డు రింగ్‌రోడ్డు, అమరావతి రోడ్డు పరిసర ప్రాంతములలో 4ఎకరములు లీజుకు కావలెను. సంప్రదించండి. 99485 25695, 91007 71634 [G-676418]

SERVICES

BUSINESS OFFER

■నిరుద్యోగులకు, గృహిణులకు, వ్యాపారులకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లకు వారం వారం అత్యధిక ఆదాయం తీసుకునే అద్భుత అవకాశం. 91002 28505, 93980 72595 [G-613649]

■అతి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం సంపాదించుకునే వ్యాపార అవకాశం. Part Time & Full Time 18సం॥ నిండిన వారు సంప్రదించండి. ఫోన్: 91001 62146 [G-1926]

■వయస్సుతో నిమిత్తం లేని ఎటువంటి పెట్టుబడి లేని బిజినెస్ చేయాలన్న ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి సువర్ణ అవకాశం. సంప్ర॥ 7989688520 [G-623]

■Golden Opportunity for Investment. Double Your Amount in 6 to 9 Months. Land Security & Agreement. 100% Safe & Secure Investment 9396773456 [G-676395]

■మైనపు వత్తులు తయారు చేసి అధిక ఆదాయం సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నో చార్జెస్. శ్రీనివాసా కాండిల్స్ & డాల్స్, ఫోన్: 99404 68903 / 73974 93501. [V- 688780]

CELL PHONE SERVICES

■సొంతంగా షాపు పెట్టుకునే విధంగా సెల్‌ఫోన్ రిపేరు రెండు నెలలలో తెలుగులో నేర్పబడును. 100%ప్రాక్టికల్. ఫీజు 6వేలు, నవీన్ సెల్ టెక్నాలజీస్, బ్రాడీపేట, 3వలైను. గుంటూరు 9849807659 [G-676342]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095 615131 [G-676396]

■బంగారం బ్యాంకులలో, ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టుపెట్టిన బంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 7993635688 [G-627]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 93460 30358 [B-6126]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 91606 90477 [B-6127]

■బంగారం బ్యాంకులలో & ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న వస్తువులను విడిపించి కొనబడును. సంప్రదించండి. ✆9948705090, 9160555654. [B-699561]

■బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్) సంప్ర॥ ✆ 95813 29448. [B-699562]

■సాయి గోల్డ్ ఫైనాన్స్-బంగారం బ్యాంకులలో మరియు ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో ఉన్నవి విడిపించి, ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ 81868 32028, 95536 53719 [O-617578]

■Gold Netic బంగారం బ్యాంకులో, తాకట్టు సంస్థలలో ఉన్నది విడిపించి కొత్తబంగారం ధరకు కొనబడును.మరియు గిఫ్ట్‌కూపన్ ద్వారా బహుమతులు గలవు. ✆ 96427 96420, 96427 96421 [O-617701]

HEALTH CARE

ఆయుర్వేదం

■శృంగార సమస్య శీఘ్రస్కలనం పలుచని వీర్యం, నరాల బలహీనత, అంగం వంకర & స్తంభింపకపోవడం, ఈ సమస్యల కోసం మా గులికలు, క్రీమ్ & ఆయిల్ లింగవర్ధక యంత్రం ద్వారా పరిష్కారం పొందండి. 7539880120 [W-688271]

CLINIC FOR SALE

■గుంటూరులో ప్రముఖ Weight Loss Centre అమ్మకమునకు కలదు. Prime Locality మెయిన్ రోడ్ 2000Sft ఫుల్లీ ఫర్నిష్డ్ విత్ మిషనరీ. 9703577899 [G-682]



WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మల బద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-15093]

WANTED

■గుంటూరుసిటీలోని రెస్టారెంట్‌నందుP/T,F/T పనిచేయుటకు అనుభవం గల వెయిటర్స్ కావలెను.వ:18-35సం. స్వచ్ఛఆహార్ రెస్టారెంట్,లక్ష్మీపురం,మెయిన్‌రోడ్✆8019447799,9573435858 [G-676723]

■Wanted Girls aged 18-24Y to work as sales girls in a jeweller shop. Uttam jewellers, fruit market, main road,lalapet,Guntur✆9700311201 [G-676722]

■గుంటూరు సిటీలోని విన్నీస్ బ్యూటీ పార్లర్ నందు పనిచేయుటకు అనుభవం గల బ్యూటీషియన్స్ M/F కావలెను. ✆8500188841, 8500920472 [G-676721]

■గుంటూరు ఆటోనగర్‌లోని ప్రముఖ పెట్రోల్ బంక్ నందు సూపర్ వైజర్స్, పంప్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. సంప్ర ✆8555914339, 7799689889 [G-676343]

■హోటల్ సిద్ధార్థ బ్రాడీపేట 4/1 గుంటూరు నందు సూపర్‌వైజర్స్(2వీలర్‌నడిపేవారు),రిసెప్షనిస్ట్ (కంప్యూటర్ నాలెడ్జి ఉండాలి) & రూమ్ బాయ్స్‌కావలెను.9492903728,7396991317 [G-676399]

■APఫైబర్ పాతగుంటూరు కేబుల్TV ఆఫీస్‌లో పనిచేయుటకు లైన్‌బాయ్స్, కలెక్షన్‌గర్ల్స్ కావలెను.వ:18-30సం॥.అ:10th ఆపైన. కేబుల్ ఫీల్డ్‌లో అనుభవం బట్టిజీతం✆ 9177191888 [G-676720]

■పేరేచర్ల KP డిజైనర్ టైల్స్‌లో పనిచేయుటకు ఆఫీస్ ఇన్‌చార్జ్ (F) మ్యారిడ్ కావలెను. అర్హత: Tally ERP 9, అకౌంట్స్ నాలెడ్జ్, డిగ్రీ సంప్ర॥ 97013 15551, 81061 55551 [G-676718]

■AMAZON (ATES) నందు పనిచేయుటకు స్మార్ట్ ఫోన్, టూ వీలర్ కలిగిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఫోన్ కాల్స్ టైమింగ్స్ ఉ: 10గం॥-సా: 5గం॥వరకు✆ 76600 22028 [G-1967]

■World Biggest Career Opportunity Now in Guntur in Guntur. P/T, F/T. One Call Can Change Your Life. Any Degree P/ Fail. 7386406998, 8500119285, 9581774717 [G-1309]

■ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు గుంటూరు కాకుమాను,బోయపాలెం మంగళగిరి ఏరియాలలో పనిచేయుటకు ఫీల్డ్‌ఆఫీసర్,సూపర్‌వైజర్స్, సెక్యూరిటీగార్డ్స్ స్త్రీ/పు॥లు కావలెను. 87900 88786 [G-676340]

■మా హాస్పిటల్ నందు పనిచేయుటకు గార్డ్స్ పురుషులు/ స్త్రీలు, వార్డ్‌బాయిస్, OT టెక్నీషియన్స్, నర్సింగ్ స్టాఫ్ కావలెను. Cont: 94403 22231, 9100071370 [G-676421]

■ప్లాస్టిక్, కాటన్,Tobaco, కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో కం॥ ఆపరేటర్స్, రిసెప్షనిస్టులు, సూ॥వైజర్స్, Accountant కలెక్షన్ బాయ్స్ Bank Jobs అ:7th-PG 96528 47439 [G-676717]

■వెంటనే కావలెను. రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, కం॥ ఆపరేటర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, ఇన్‌చార్జెస్, హెల్పర్స్, ITI ఎలక్ట్రికల్ అ: 7th-PG. Ph: 79939 76590 [G-676398]

■తెనాలిలో శివకిషోర్ ఇండస్ట్రీస్ నందు పని చేయుటకు లేడీస్ & జంట్స్ వర్కర్స్ కావలెను. వ: 20సం॥, అ: 10thఆపై, మంచి జీతం. మార్వాడి గుడి ఎదురు, తెనాలి. 98484 14482 [G-696641]

■తెనాలిలోని వాటర్‌ప్లాంట్ నందు పనిచేయుటకు మైక్రోబయాలజిస్ట్, ఆటోడ్రైవర్స్, డెలివరి బాయ్స్, హెల్పర్స్ కావలెను. తెనాలి వారికి ప్రాధాన్యత✆9642139617, 8463939099 [G-676417]

■గ్రామీణప్రాంతములో నివసించే యువతీ/యువకులకు ఉపాధితోకూడిన శిక్షణ తరగతులు ప్రారంభమౌనవి.భోజనం&హాస్టల్‌వసతిఉచితంEdujobs academy pvt. ltd 9493920917, 7989581807 [G-676389]

■చిలకలూరిపేట TVS Showroom నందు పనిచేయుటకు ఆసక్తి గల యువకులు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. సేల్స్ పరంగా ఇన్సెంటివ్. 90591 95027 [G-618194]

■కాల్ సెంటర్‌లో కస్టమర్ కేర్ జాబ్స్ Age:19-30, Qul:ఇంటర్-PG జీతం: 9000p/m స్త్రీ/పురుషులు కావలెను. సంప్రదించండి. 97049 60166 [G-676420]

■ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీకి మీ ఇంటి వద్దనే పార్ట్‌టైం పోస్టల్ కవర్ల పై అడ్రస్ వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వారం పేమెంట్స్. సంప్ర: రాజు. Ph: 99516 09949 [G-676337]

■Ltd & MNC కంపెనీలకు జిల్లాలోని మండలాలు వారిగా పని చేయుటకు కంపెని సూ॥వైజర్స్ (34), ఫీల్డ్ ఆఫీసర్స్-27, ఇన్‌చార్జెస్-19, ప్యాకర్స్-43, స్త్రీ/పు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Age: 18-35, Qul: 7th-డిగ్రీ. Ph: 9133611487, 8096801953 [G-550]



■డి.బి.ఫ్యాషన్ నందు సేల్స్‌మెన్స్, సేల్స్‌గర్ల్స్ హెల్పర్స్ కావలెయును. బయోడేటాతో సంప్రదించవలయును. 92460 39751. అడ్రస్ : అరండల్ పేట, 4వలైను, మెయిన్‌రోడ్, గుంటూరు. [G-649]

■గుంటూరులోని బార్ & రెస్టారెంట్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్, వెయిటర్స్, సప్లయర్స్ కావలెను. వసతి+భోజన సదుపాయం కలదు. సంప్ర॥ 7032784260 [G-500]

■అనంతపురం జిల్లాలో ప్రముఖ రెస్టారెంట్ / హోటల్‌లో పనిచేయుటకు వంట మాస్టర్లు, స్టాఫ్ బాయ్స్ కావలెను. రూమ్ + వసతి సౌకర్యం కలదు. 9441143515, 9885149928. [A-303]

■ఇంటర్నేషనల్ బ్రాండ్ ఐస్‌క్రీం పార్లర్ కౌంటర్ నందు పనిచేయుటకు గర్ల్స్ & బాయ్స్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే సంప్ర॥ ✆ 9502729739, 9246496668. [B-595810]

■మీ జిల్లాల్లోని ప్రై॥ ప్రై॥ LTD కం॥లకు సూ॥వైజర్స్, ప్యాకర్స్, ITI అటెండర్స్ ఇన్‌చార్జెస్, ఆపరేటర్స్ కావలెను. మంచి జీతం + O.T కలదు. బో॥ 2 వేలు. రూం+భో॥ ఫ్రీ. Ph : 96760 28517. [V- 301]

■Work from Home. are you Looking for part time Jobs? Cont : ✆ 9985352849, 9985336827. [B-595830]

■ట్రైనింగ్ విత్ ప్లేస్‌మెంట్. మా వద్ద A/cలు, సిసి టివి కెమెరాలు, ల్యాప్‌టాప్‌లు ప్రింటర్స్, రిపేరింగ్‌లో ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్‌మెంట్ ఇవ్వబడును. రూం + భోజనం ఫ్రీ. ✆ 9160963361, 0866-6622218. [B-595831]

■పవర్‌ప్లాంట్ నందు పర్మినెంట్‌గా చేయుటకు ITI, డిప్లమా, B.Tech (ALL) Any డిగ్రీ. స్త్రీ/పు కావలెను. ఫ్రీ రూమ్, భోజనం కలదు. జీతం: 20వేలు. సంప్ర: 7036151783. [M-598533]

■అతితక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే పాత రికార్డ్స్ చూసి, కొత్త రికార్డ్స్ రాసినందుకు వారం వారం అధిక ఆదాయం పొందండి. ✆ 7702965741. [T-2611]

■ప్రముఖ సిమెంట్ ఫ్యాక్టరీలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేయుటకు డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు కావలెను. Qly: 10th Pass ఆపైన. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్ర: ✆ 9640141999. [B-595840]

■గుంటూరు జిల్లాలో క్రొత్త బ్రాంచ్ ఆఫీసులో పర్మినెంటుగా Job చేయుటకు యువతీ, యువకులు కావలెను. అ: 10th ఇంటర్, డిగ్రీ P/F, A: 18-26 నోఫీ, రూం ఫ్రీ 9100701588, 9704142164 [T-0890796]

■మీ జిల్లాల్లోని ఏరియాల్లో గల కం॥లకు సూ॥వైజర్స్, హెల్పర్స్, ప్యాకర్స్, టీమ్‌లీడర్స్ ITI అటెండర్స్ కావలెను. జీతం : 12,600/- OTతో 18000/-,బోనస్ 2500/- రూం+భో॥ ఫ్రీ. ఫోన్ : 99639 80829, 99513 57729. [V- 306]

■ఇంటి వద్దనే ఉండి ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ యొక్క పాతరికార్డ్స్ చూచి క్రొత్త రికార్డ్స్ రాయుటకు స్త్రీ/పు కావలెను. అందరూ అర్హులే వారానికి జీతం : 5 వేలు సంప్ర : 7287957883. [P- 897270]

హోంగార్డు డ్రైవర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- అర్బన్ జిల్లా పరిధిలో వారు మాత్రమే అర్హులు
- కనీస విద్యార్హత 7వ తరగతి పాసై ఉండాలి
- ఈ నెల 8 నుంచి 10 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం

గుంటూరు: రాజధానిగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో పోలీస్ విధులు పెరిగాయి. ఈ నేపథ్యంలో అధికారులకు వాహనాల కేటాయింపు జరగడంతో మూడేళ్లుగా అర్బన్ జిల్లా పోలీసులు డ్రైవర్ల సమస్యలను ఎదుర్కొంటున్నారు. దీనిని అధిగమించేందుకు హోంగార్డు పోస్టుల్లో డ్రైవర్లను తీసుకునేందుకు అర్బన్ ఎస్పీ సిహెచ్.విజయారావు శ్రీకారం చుట్టారు. అర్బన్ జిల్లా పరిధికి చెందిన అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. 40 హోంగార్డు పోస్టులను భర్తీ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియకు సంబంధించిన అర్హతల వివరాలను బుధవారం ఎస్పీ వెల్లడించారు.

అర్హతలు

అర్బన్ జిల్లా పరిధిలోని గుంటూరు నగరంతోపాటు నల్లపాడు, మేడికొండూరు, పత్తిపాడు, వట్టిచెరుకూరు, చేబ్రోలు, కాకాని, మంగళగిరి, తాడికొండ, తాడేపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలోని వారు మాత్రమే దరఖాస్తులు చేసుకునేందుకు అర్హులు. ఈ ఏడాది జనవరి ఒకటి నాటికి 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు కలిగి, 7వ తరగతి పాసై, కనీసం 160 సెం.మీ ఎత్తు ఉండాలి. ఎలాంటి కేసులు లేకుండా, సత్ప్రవర్తన కలిగి ఉండి, ఆరోగ్యవంతులు అర్హులు. హెవీమోటరు వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలి.

దరఖాస్తు ఇలా..

గుంటూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 8న ప్రత్యేక కౌంటరు ఏర్పాటు చేస్తారు. ఇది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు వరకు కొనసాగుతుంది. దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఎస్పీ గుంటూరు అర్బన్ జిల్లా పేరుతో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లే విధంగా రూ.25 డీడీని తీసుకొని ప్రత్యేక కౌంటర్ వద్దకు వెళ్లాలి. అక్కడ డీడీ చూపితే విధుల్లో ఉండే అధికారులు దరఖాస్తు అందజేస్తారు. పూర్తి చేసిన దరఖాస్తుతో పాటుగా విద్యార్హత, జనన ధ్రువీకరణ, స్థానికత, కుల ధ్రువీకరణ, లైసెన్స్, ఆధార్ జిరాక్స్ కాపీలతో పాటు మూడు పాస్‌పోర్టు ఫొటోలను జతచేసి అధికారులకు అందజేయాలి.

సద్వినియోగం చేసుకోండి



ఆయా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో నివాసం ఉంటున్న వారు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలి. దరఖాస్తుల అందజేతలో ఎలాంటి తప్పులు, ఫేక్ డాక్యుమెంట్లు పెట్టినా విచారణలో పట్టుబడితే చర్యలు తప్పవు. అర్హులైన వారు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

–సిహెచ్.విజయారావు, అర్బన్ ఎస్పీ

ముగిసిన ఎస్‌డీఆర్‌ఎఫ్ శిక్షణ

మంగళగిరి రూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని 6వ బెటాలియన్‌లో ఏపీఎస్‌పీ సిబ్బందికి గత సంవత్సరం డిసెంబర్ 5వ తేదీ నుంచి జనవరి 3 వరకు జరిగిన ఎస్‌డీఆర్‌ఎఫ్ శిక్షణ కార్యక్రమం బుధవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఏపీఎస్‌పీ బెటాలియన్ డీఐజీ కె.సూర్యచంద్ర మాట్లాడుతూ విపత్తులు వచ్చిన సమయంలో ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ బత్తుల శ్రీరామమూర్తి, అడిషనల్ కమాండెంట్ సాయిప్రసాద్, డిప్యూటీ కమాండెంట్ ఎం.ఎస్.రెడ్డి, 10వ బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్‌లు శ్రీనివాస బాబ్జి, వెంకటేశ్వర్లు, శివరామప్రసాద్, ఆర్‌ఐలు కె.రాంబాబు, ప్రకాశరావు, సాయిరామ్, మోహనరావు, ఎస్‌డీఆర్‌ఎఫ్ ఆర్‌ఐ సందెపోగు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంతటా అదే చర్చ

సాక్షి, విజయవాడ: సంప్రదాయాలకు విరుద్ధంగా దుర్గగుడిలో తాంత్రిక పూజలు జరగడం ఇంద్రకీలాద్రిపై హాట్ టాపిక్‌గా మారింది. దీనికితోడు ఈవో సూర్యకుమారిని బదిలీ చేశారంటూ సమాచారం రావడంతో బుధవారం దీనిపైనే చర్చ జరిగింది. ఈవో సూర్యకుమారి స్థానంలో సింహాచలం ఈవో రామచంద్ర మోహన్ ఇన్‌చార్జి బాధ్యతలు తీసుకుంటారంటూ జోరుగా ప్రచారం సాగింది. అయితే, బుధవారం రాత్రి వరకూ ఈవోను మార్చుతున్నట్లు ప్రభుత్వం ఎటువంటి ప్రకటన చేయకపోవడంతో అంతా సందిగ్ధంలో పడింది. దీనిపై పూర్తి విచారణ చేయించి, నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని దేవాదాయ శాఖ మంత్రి ప్రకటించడంతో ఏ నిమిషానికి ఏం జరుగుతుందోనన్న ఆందోళన దేవస్థానం వర్గాల్లో నెలకొంది.



మరోసారి బయటపడ్డ విభేదాలు

దుర్గగుడి పాలకమండలికి, ఈవో సూర్యకుమారికి మధ్య విభేదాలు మరోసారి బయటపడ్డాయి. తాంత్రిక పూజలు జరగడంపై తాము గతనెల 30న పాలకమండలిలో చర్చించినా ఈవో సూర్యకుమారి వేగంగా నిర్ణయం తీసుకోలేదని, అందువల్ల ఆమెను ఈవో పదవి నుంచి తొలగించి విచారణ చేయాలంటూ పాలకమండలి సభ్యులు డిమాండ్ చేశారు. అదే సమయంలో కొంతమంది సభ్యులు దేవస్థానంలో జరుగుతున్న కొన్ని అవినీతి వ్యవహారాలను మీడియా వద్ద ఏకరువు పెట్టారు. సూర్యకుమారి కూడా సాయంత్రం 4 గంటలకు తనను కలిసిన మీడియాతో మాట్లాడేటప్పుడు పాలకమండలి సభ్యులను కలుపుకోలేదు. పాలకమండలి సభ్యులు చేసిన వ్యాఖ్యలకు స్పందించలేదు. తాంత్రిక పూజలు జరిగాయని పాలకమండలి సభ్యులు చెబుతుంటే.. కేవలం శుద్ధిచేసే కార్యక్రమమే జరిగిందంటూ ఈవో సూర్యకుమారి చెప్పారు. వైదిక కమిటీ, ఆలయ అర్చకులతో ఆరోజు సంఘటనపై ఈవో సుదీర్ఘంగా చర్చించారు. అదే సమయంలో దేవస్థానం ప్రతిష్ట దెబ్బతినేలా ఎవరూ మాట్లాడటం సరికాదంటూ ఈవో సూర్యకుమారి వ్యాఖ్యలు చేశారు. ఆరోజు ఏం జరిగిందనే అంశంపై తాము విచారణ చేయిస్తున్నామని, మొత్తం నివేదికను ప్రభుత్వానికి పంపుతామని చెప్పారు.

మసకబారుతున్న ఆలయ ప్రతిష్ట

దుర్గగుడిలో ఇటీవల జరుగుతున్న కొన్ని సంఘటనలు దేవాలయ ప్రతిష్టను మసకబార్చేలా ఉన్నాయి. ఇటీవల దేవస్థానంలో ఒక అటెండర్ చంద్రశేఖర్ టికెట్లు రీసైక్లింగ్ చేస్తుండగా అయ్యప్ప భక్తులకు పట్టుబడ్డాడు. చివరకు చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేశారు. అంతకుముందు విజిలెన్స్ నివేదికలోనూ ఏడాది కాలంగా దేవస్థానంపై జరుగుతున్న అవకతవకలను బహిర్గతం చేశారు. ప్రసాదాల తయారీ నుంచి ఇంజినీరింగ్ విభాగం వరకూ జరుగుతున్న అవినీతిని ఈ నివేదికల్లో విజిలెన్స్ అధికారులు ఏకరువు పెట్టారు.

మార్చిలోగా భవనాలు ప్రారంభం

- రాష్ట్ర ఏసీబీ డీజీపీ ఆర్‌పీ ఠాకూర్

లక్ష్మీపురం(గుంటూరు): రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖకు సంబంధించి నూతన భవనాలు మార్చిలోగా ప్రారంభమవుతాయని ఆ శాఖ డీజీపీ ఆర్.పి.ఠాకూర్ అన్నారు. గుంటూరు పోలీస్ క్వార్టర్స్ ప్రాంగణంలో జిల్లా రీజనల్ అవినీతి నిరోధక శాఖ కార్యాలయ నిర్మాణ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రీజనల్ కార్యాలయం రూ.1.75 కోట్లతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరిలో ఈ భవనం ఐపీఎస్ అధికారి స్థాయిలో ఉపయోగకరంగా ఉండేలా సిద్ధం చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఏలూరు, తిరుపతి, వైజాగ్‌లలో నూతన భవనాలు ప్రారంభించామని చెప్పారు. విజయనగరం, నెల్లూరు, కర్నూలు, రాజమండ్రిలో భవనాలు చివర దశకు వచ్చాయన్నారు. ఈ ఏడాది మార్చిలోగా కృష్ణా, ప్రకాశం జిల్లాల్లో తప్ప మిగిలిన 11 జిల్లాల్లో నూతన భవనాలు పూర్తిస్థాయిలో సిద్ధం అవుతాయని వివరించారు.

ప్రజలకు నమ్మకం పెరిగింది

ప్రజలకు తమ శాఖపై నమ్మకం మరింతగా పెరగడం వల్లనే రాష్ట్ర వ్యాప్తంగా అవినీతి పరులపై రికార్డు స్థాయిలో కేసులు నమోదు చేశామని చెప్పారు. 2017లో రాష్ట్ర వ్యాప్తంగా 137 ట్రాప్ కేసులు, 46 ఆదాయాన్ని మించిన ఆస్తులు, 50 క్రిమినల్ కేసులు కట్టామన్నారు. గతేడాదిలో 5 కేసుల్లో అవినీతిపరులపై విచారణ పూర్తి కావడం, వారికి శిక్షలు కూడా విధించారని తెలిపారు.



వివరాలు తెలుసుకుంటున్న డీజీపీ ఆర్‌పీ ఠాకూర్

సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

- ఆర్టీసీ ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి

పాతగుంటూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా ఆర్టీసీ అదనపు సర్వీసులను ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం జ్ఞానంగారి శ్రీహరి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 13 డిపోల నుంచి 448 అదనపు సర్వీసులను ప్రణాళికబద్ధంగా సిద్ధం చేసి దూర ప్రాంతాల నుంచి వచ్చి, తిరిగివెళ్లే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురువారం నుంచి అన్ని బస్‌స్టేషన్లలో బుకింగ్ కౌంటర్ల వద్ద, ఆన్‌లైన్‌లో టికెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి గుంటూరుకు వచ్చే వారి కోసం 330 బస్సులు, బెంగుళూరు నుంచి గుంటూరుకు 40, చెన్నై నుంచి గుంటూరుకు 60 బస్సులు, అదేవిధంగా తిరిగి వెళ్లే ప్రయాణికుల కోసం గుంటూరు నుంచి హైదరాబాద్‌కు 350, బెంగుళూరుకు 45, చెన్నైకి 70, విశాఖపట్నంకు 3, తిరుపతికి 5, నెల్లూరుకు 2, కడపకు 2, నంద్యాలకు ఒక బస్సును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు సర్వీసులను ఏర్పాటు చేస్తామని ఆర్ఎం.శ్రీహరి తెలిపారు.

రింగు రోడ్డు మార్గాల్లో పారిశ్రామిక టౌన్‌షిప్‌లు

అప్పుడే భూసమీకరణకు భూయజమానులు ముందుకొస్తారు
సీఆర్‌డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

సాక్షి, అమరావతి : రాజధాని అవుటర్, ఇన్నర్ రింగు రోడ్డు మార్గాల్లో రెండు, మూడు పారిశ్రామిక టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. పారిశ్రామిక జోన్ల ఏర్పాటు ద్వారా ఆ ప్రాంతం వాణిజ్యపరంగా త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని, అప్పుడు భూయజమానులు భూసమీకరణ కింద భూమిలిచ్చేందుకు ముందుకు వస్తారని తెలిపారు. దీనిపై 30 రోజుల్లోపు ప్రతిపాదనలు ఇవ్వాలని చెప్పారు. బుధవారం రాత్రి విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో సీఆర్‌డీఏ సమీక్ష సమావేశంలో అమరావతిలో చేపట్టే రహదారి ప్రాజెక్టులపై మాట్లాడారు. అమరావతి–అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే మార్గంలో కూడా పలు జిల్లాల పరిధిలో పారిశ్రామిక టౌన్‌షిప్‌లు ఏర్పాటు చేయాలని అన్నారు. మూడు, నాలుగేళ్లలో ఏర్పాటు చేయబోయే అంతర్జాతీయ విమానాశ్రయం అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే భూ సమీకరణకు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఇన్నర్ రింగు రోడ్డుకు ఐదు గ్రామాల రైతులు భూమిలిచ్చేందుకు అంగీకరించారని సీఆర్‌డీఏ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. హైబ్రిడ్ నమూనాలో ఈ ప్రాజెక్టును చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

అవుటర్ రింగ్ రోడ్డుకు అనుమతులు

189 కిలోమీటర్ల అవుటర్ రింగు రోడ్డు నిర్మాణానికి జాతీయ రహదారుల శాఖ అనుమతులిచ్చిందని, రూ.17,761 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును చేపడుతున్నట్టు సీఆర్‌డీఏ కమిషనర్ తెలిపారు. అమరావతి–అనంతపురం ఎక్స్‌ప్రెస్ రహదారి పూర్తయితే 13 జిల్లాల మధ్య ప్రయాణ భారం తగ్గిపోతుందని, రాయలసీమ రాజధానికి బాగా దగ్గర అవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. 200 మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్న ఈ రహదారికి సమాంతరంగా రైల్వే లైను కూడా రానుండటంతో దారిపొడవునా వున్న జిల్లాలలో అభివృద్ధి జరుగుతుందని, దీనికి సంబంధించిన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కృష్ణానదిపై నిర్మించబోయే బ్రిడ్జిల కోసం ప్రపంచంలోని అత్యుత్తమ నిర్మాణాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఈ సమావేశంలో అధికారులకు సూచించారు. మార్చి 31 నాటికి పూర్తి చేయాల్సిన కనకదుర్గమ్మ ఫ్లైవోవర్ నిర్మాణ పనుల పురోగతిని ముఖ్యమంత్రి సమీక్షించారు. మంత్రి పి.నారాయణ, రవాణా, రహదారుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేటా, సీఆర్‌డీఏ ముఖ్య కార్యదర్శి అజయ్‌జైన్, కమిషనర్ శ్రీధర్ చెరుకూరి, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఎండీ లక్ష్మీపార్థసారథి పాల్గొన్నారు.

'జేకేసీ' స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

గుంటూరు ఎడ్యుకేషన్: జాగర్లమూడి కుప్పుస్వామి చౌదరి (జేకేసీ) కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో పూర్వ విద్యార్థులు కీలకమైన పాత్ర పోషించాలని కళాశాల పూర్వ విద్యార్థి, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. జేకేసీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (జేకేసీ కోసా) ఆధ్వర్యంలో రూపొందించిన కళాశాల స్వర్ణోత్సవ వేడుకల బ్రోచర్‌ను జేకేసీ కళాశాలలో బుధవారం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో కళాశాలలో నిర్వహించే స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా 50 ఏళ్లలో విద్యాభ్యాసం పూర్తి చేసి దేశ, విదేశాల్లో ఉన్నత రంగాల్లో రాణిస్తున్న పూర్వ విద్యార్థులు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

‘ఉమ్మెత్త’ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్,
జెడ్పీహెచ్ఎస్, కమ్మకండ్రిగ,
చిత్తూరు జిల్లా.




విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని ‘హైలస్’ అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని ‘వల్కలం’అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని ‘దవ్వ’ అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్‌లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్‌లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని ‘గ్లామెరూలస్’ అంటారు. గ్లామెరూలస్‌లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.



మూత్రం తయారీ విధానం

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను ‘యురేమియ’ అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే ‘హిమోడయాలసిస్’ అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్‌లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్‌లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్‌లు, టానిన్‌లు, రెసిన్‌లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్‌లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్‌లు, రెసిన్‌లు, టానిన్‌లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో ‘స్కోపాలమైన్’ అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. ***అనుబంధ విసర్జకావయవాలు***
i) ***ఊపిరితిత్తులు:*** CO_2, నీటి ఆవిరి
ii) ***చర్మం:*** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) ***కాలేయం:*** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) ***పెద్దపేగు:*** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్‌ల లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్‌బుక్‌లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్‌పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్‌ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్‌లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపొడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | (or) Parent /
Child   Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt



BANK
POs, Clerks
Special
Reasoning

C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation


1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grand-father's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U — S
S is the son of Y ⇒




∴ U is the daughter of Y ⇒



Y is the only child of D and D is married to X ⇒




D is the sister of P ⇒ D — P
∴ X is a male
Now combining the relations




5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3

6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4


(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q
T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V
⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4

7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1

10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4


- పంటల అవశేషాలను తగలబెడితే పోషకాల అసమతుల్యత
- పై పొరలలో పోషకాలు నింపటానికి మల్చింగ్ తప్పనిసరి
- రాష్ట్రస్థాయి రైతుల శిక్షణలో ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్

ప్రకృతి వ్యవసాయంతోనే

రైతులకు మేలు



శిక్షణకు హాజరైన రైతులు



మాట్లాడుతున్న సుభాష్ పాలేకర్

ఏఎన్‌యూ : ప్రకృతి వ్యవసాయంతోనే రైతులకు మంచి భవిష్యత్ ఉందని ప్రకృతి శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ పేర్కొన్నారు. గుంటూరులోని ఏఎన్‌యూ ఎదురుగా బైబిల్ ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి రైతుల శిక్షణ కార్యక్రమంలో నాలుగో రోజు బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... 1988 నుంచి 2000 సంవత్సరం వరకు జరిగిన పరిశోధనల్లో భూమి పై పొరలలో కంటే లోతుకు వెళ్లే కొద్దీ ఎక్కువ పోషకాలు ఉన్నట్లు తేలిందన్నారు. లోపలి పొరలలోని పోషకాలను మొక్కలకు అందించటానికి ప్రకృతి వ్యవస్థ చక్కగా ఉపయోగపడుతుందని వివరించారు. పంటల అవశేషాలను తగలబెట్టడం వలన పోషకాల సమతుల్యత దెబ్బతిని తర్వాత వేసే పంటలకు పోషకాలు అందకుండా పోతాయన్నారు. అందువల్లే పంటలకు రైతులు ఎరువులు, మందులు వాడుతున్నారని, దీనివలన భారత ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా నష్టపోతోందని స్పష్టం చేశారు. మరోవైపు ఈ అవశేషాలను, సేంద్రియ వ్యవసాయం కోసం ఉపయోగించే పదార్థాల వాడకం వల్ల నేలలోని పోషకాలు దెబ్బ తింటాయన్నారు. కాబట్టి నేలలోని పోషకాల సమతుల్యత కోసం, పంటల అవశేషలన్నీ కేవలం 'మల్చింగ్' (అచ్ఛాదన) రూపంలో మాత్రమే వినియోగించాలని సూచించారు. కంపోస్టు, వర్మీ కంపోస్టు, బయో, నాడేడ్ కంపోస్టును వాడకూడదని స్పష్టం చేశారు. పై పొరలలో పోషకాలు నింపటానికి మల్చింగ్ (అచ్ఛాదన) తప్పనిసరి అని పేర్కొన్నారు. ద్రౌపతి వంటి భూమాతకు చీర వంటిది మల్చింగ్ అని వర్ణించారు. ఎవరైతే పంటల అవశేషాలను తగలబెడతారో వారిని దుర్యోధనుడితో పోల్చారు. పెట్టుబడి లేని ప్రకృతి సేద్యం చేసేవారిని సాక్షాత్తూ శ్రీకృష్ణ భగవంతుడు వంటివారుగా పేర్కొన్నారు. ఈ శిక్షణలో వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ హరి జవహర్‌లాల్, జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరరావు, జేడీఏ విజయభారతి, డీడీలు రామలింగయ్య, తిరుపతయ్య, ఏడీలు ఫయాజ్ అహ్మద్, హైమావతి, జగన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

హోరాహోరీ పోరులో ప్రకాశం జిల్లా జట్టుపై కృష్ణా జిల్లా జట్టు విజయం



తలపడుతున్న కృష్ణా, ప్రకాశం జిల్లాల క్రీడాకారులు

మైలవరం : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని, క్రీడాకారులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర ఔన్నత్యాన్ని ఇతర రాష్ట్రాల్లో తెలియజేయాలని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి బాలిరెడ్డి అన్నారు. మైలవరం డాక్టర్ హనిమిరెడ్డి స్టేడియంలో ప్రారంభమైన 3వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సీనియర్ బాలుర అంతర్ జిల్లా ఫుట్‌బాల్ పోటీలకు బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌లను తిలకించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల మధ్య సోదరభావాన్ని పెంపొందించాలన్నారు. ప్రతిభతో గుర్తింపు తెచ్చుకోవాలని తెలిపారు. క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం వైస్ ప్రెసిడెంట్ డి. జగన్నాథరెడ్డి, కార్యదర్శి మలిరెడ్డి శ్రీనివాసు పాల్గొన్నారు. ముందుగా అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలలో రాష్ట్రంలోని 13కుగాను 10 జిల్లాల క్రీడాకారులు మాత్రమే పాల్గొన్నారు. రెండవ రోజు బుధవారం కడప, తూర్పు గోదావరి జిల్లాల మధ్య జరిగిన పోటీలో కడప 1–0 గోల్‌తో విజయం సాధించింది. నెల్లూరు, పశ్చిమ గోదావరి మధ్య జరిగిన మ్యాచ్ డ్రాగా మిగిలింది.

కృష్ణా జిల్లా ప్రకాశం జిల్లా మధ్య హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జిల్లా ప్రకాశంపై 1–0 గోల్‌తో విజయం సాధించింది. చిత్తూరు జిల్లా కర్నూల్‌పై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, తూర్పు గోదావరి జిల్లా గుంటూరు జిల్లాపై 2–1 గోల్స్‌తో విజయం సాధించింది, నెల్లూరు జిల్లా తూర్పు గోదావరి జిల్లాపై 1–0 గోల్‌తో విజయం సాధించింది.

అంతర్ జిల్లా ఘరానా దొంగ అరెస్ట్

- రూ.4 లక్షల విలువైన బంగారం, నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు

మంగళగిరి రూరల్ : మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓ అంతర్ జిల్లా ఘరానా దొంగ వివరాలను నార్త్ జోన్ డీఎస్పీ గోగినేని రామాంజనేయులు వెల్లడించారు. ఇంటికి గడియ పెట్టకుండా, ఆదమరిచి ఉన్న గృహాలను టార్గెట్ చేస్తూ పలు జిల్లాల్లో దొంగతనాలకు పాల్పడిన షేక్ షాన్వాజ్ అలియాస్ శాన్మాస్‌ను మంగళగిరి పోలీసులు చాకచక్యంగా పట్టుకొన్నారు. అతను మంగళగిరి పట్టణంలో డిసెంబర్ 28న వివిధ ప్రాంతాలలో, ఒకేరోజు రెండు గృహాలలో బంగారం, నగదు చోరీ చేశాడు. డిసెంబర్ 30న ఓ ఇంటిముందు పార్క్ చేసి ఉన్న బైక్‌ను దొంగిలించాడు. గుంటూరు సీసీఎస్ పోలీసుల గాలింపు చర్యల్లో భాగంగా తాడేపల్లి పట్టణ పరిధిలోని పోలకంపాడులో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి రూ.1,70,000 నగదు, 88 గ్రాముల బంగారం, 5 తులాల వెండి, రెండు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.4 లక్షలు ఉంటుందని తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ సీఐలు షేక్ అబ్దుల్ అజీజ్, టీవీ రత్నస్వామి, ఎస్ఐలు సుబ్బారావు, షేక్ అబ్దుల్ అలీం, మంగళగిరి పట్టణ సీఐ హరికృష్ణ, ఎస్ఐ బాలకృష్ణ, క్రైం సిబ్బంది సాంబశివరావు, కె.దాలి నాయుడులను డీఎస్పీ అభినందించారు.

సత్తా చూపిన క్రీడాకారులకు అభినందనలు





జాతీయస్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో పతకాలు సాధించిన ఏపీ బాల, బాలికల జట్టు సభ్యులను సత్కరించిన శాప్ ఎండీ బంగార్రాజు, ఓఎస్‌డీ రామకృష్ణ, తదితరులు

- 5న 'జన్మభూమి'లో సీఎం ఎదుట బాల్ బ్యాడ్మింటన్ ప్రదర్శన
- 'శాప్' ఎండీ ఎన్.బంగారురాజు

విజయవాడ స్పోర్ట్స్ : జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈనెల 5వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో బాల్ బ్యాడ్మింటన్ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఎండీ ఎన్.బంగారురాజు తెలిపారు. స్థానిక ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో బుధవారం బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల అభినందన సభ జరిగింది. గతనెల 26 నుంచి 30వ తేదీ వరకు భువనేశ్వర్‌లో జరిగిన 37వ జాతీయ సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ జట్ల సభ్యులను శాప్ ఎండీ బంగారురాజు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాప్ ఎండీ బంగారురాజు మాట్లాడుతూ, విజేతలుగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ బాలుర జట్టుకు రూ.లక్ష, రన్నరప్‌గా నిలిచిన బాలికల జట్టుకు రూ.50 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం నుంచి క్రీడలకు పూర్తి సహకారం లభిస్తోందని చెప్పారు.

బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు పూర్వ వైభవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే, ఈనెల 5 నుంచి 9వ తేదీ వరకు హరియాణాలో జరగనున్న 63వ జాతీయ స్కూల్ గేమ్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ, ఏపీ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.వెంకట్రావ్, ఉపాధ్యక్షుడు సింగరాజు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి వెయిట్ లిఫ్టర్లకు పతకాలు


మంగళగిరి రూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని ఫిట్ జోన్‌లో శిక్షణ పొందుతున్న పలువురు వెయిట్ లిఫ్టర్లు పతకాలు సాధించారు. హైదరాబాద్‌లో డిసెంబర్ 23 నుంచి 28 వరకు జరిగిన అండర్ 17, అండర్ 19 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో పతకాలు గెలుపొందినట్లు పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 17 విభాగంలో షేక్ సాదియా అల్‌మాస్, పురుషుల విభాగంలో పి.భరత్ బంగారు పతకాలు సాధించారని తెలిపారు. అలాగే, అండర్ 19 విభాగంలో గండికోట కృష్ణబాబు, గండికోట శ్రీహరి కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరిని బుధవారం మంగళగిరిలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, అండర్ 17 స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రటరీ వైవీ చిరంజీవి, అండర్ 19 స్కూల్స్ గేమ్స్ జిల్లా సెక్రటరీ టీటీకే ప్రసాద్, గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు షేక్ సంధాని, సెక్రటరీ గుమ్మడి పుల్లేశ్వరరావు తదితరులు అభినందించారు.



విజేతలను అభినందిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, షేక్ సంధాని

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపాముని 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి



పూరించండి






కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!







ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి





దారి కనుక్కోండి




F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS, DRIFT, FISHING, FLAKES, FLURRIES, FUN, HOCKEY, ICY, PLAY, PLOW, SALT, SAND, SCRAPER, SCULPTURE, SHOVEL

SKATING, SKIING, SLIDING, SLIPPERY, SNOWBALL, SNOWBLOWER, SNOWMAN, SNOWMOBILE, STORM, WHITE

పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!



ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!

అంతా మా ఇష్టం

- జన్మభూమి సభల్లో అధికార పార్టీ నేతల అత్యుత్సాహం
- గుంటూరులో ఎమ్మెల్యే, అధికారులపై దూషణలకు దిగిన టీడీపీ నేత
- జన్మభూమి సభలో నేలపై కూర్చుని నిరసన తెలిపిన ఎంపీటీసీ
- జూలకల్లులో వైఎస్సార్‌సీపీ నేతలపై టీడీపీ నేతల దాడి



గుంటూరు నగరంలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్యేముస్తఫాతోపాటు అధికారులతో వాగిద్వానికి దిగిన టీడీపీ నేత అల్తాఫ్



శావల్యాపురం మండలం మతుకుమల్లిలో తనను సభావేదికపైకి ఆహ్వానించకపోవడంతో కింద కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపీటీసీ మరియబాబు

సాక్షి, గుంటూరు:

నిరసనలు.. నిలదీతలు..ఏ పదవి లేక పోయినా టీడీపీ నేతలు దర్జాగా వేదికలపై కూర్చుంటున్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులకు మాత్రం అడుగడుగునా అవమానాలు..ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులను సైతం లెక్క చేయడం లేదు.. వారిపై దూషణలకు సైతం దిగుతూ అధికారిక దౌర్జన్యానికి పాల్పడుతున్నారు.. మహిళా ప్రజా ప్రతినిధుల స్థానంలో వాళ్ల భర్తలు సభలు నిర్వహిస్తున్నారు.. ఇదీ జిల్లాలో జరుగుతున్న జన్మభూమి– మా ఊరు గ్రామ సభల తీరు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ జన్మభూమి సభల సాక్షిగా అధికారులే ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారు. గుంటూరు నగరంలోని రెండో డివిజన్‌లో జరిగిన జన్మభూమి సభలో ఏ ప్రభుత్వమైనా ప్రజలకు మేలు చేయాలనే తలంపుతో వ్యవహరించాలని గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే ముస్తఫా...అన్న సమయంలో టీడీపీ నేతలు వాదనకు దిగారు. టీడీపీ నేత అల్తాఫ్ ఎమ్మెల్యే ముస్తఫాపై గొడవకు దిగడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 'అసలు మా వార్డులో మాట్లాడటానికి నువ్వు ఎవర'ంటూ స్థానికులు అల్తాఫ్‌ను నిలదీయటంతో నీళ్లు నమిలారు. ఇదే సమయంలో నగరపాలక సంస్థ ఏసీ రామచంద్రారెడ్డిపై సైతం ఆయన దూషణలకు దిగారు.



క్రాపలో రోడ్డు నిర్మించకపోవడంతో పాలకులు, అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

మరుగుదొడ్ల నిర్మాణానికి లంచం

మరుగుదొడ్లు మంజూరు చేయడానికి రూ. 5 వేలు లంచం అడుగుతున్నారంటూ యడ్లపాడు మండలం ఛంఘిస్‌ఖాన్‌పేటలో జరిగిన జన్మభూమి సభలో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. శావల్యాపురం మండలం మతుకుమల్లిలో జన్మభూమి సభకు తనకు ఆహ్వానం పంపకపోవడంపై ఆగ్రహించిన వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభా వేధిక ఎదురుగా నేలపై కూర్చుని నిరసన తెలిపారు. పిడుగురాళ్ల మండలం జూలకల్లులో జన్మభూమి సభ సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీలను టీడీపీ నేతలు చించివేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో వైఎస్సార్ సీపీ కార్యకర్తకు గాయాలయ్యాయి. ఒక్క ఇంటిలో ఏడు మరుగుదొడ్లు నిర్మించినట్లుగా చూపి టీడీపీ కాంట్రాక్టర్‌లు బిల్లులు మార్చుకోవడంపై ఈపూరు మండలం ఊడిజర్లలో జరిగిన గ్రామ సభలో గ్రామస్తులు అధికారులు, నేతలను నిలదీశారు. ముప్పాళ్ల మండలం దమ్మాలపాడులోని జిల్లా పరిషత్ పాఠశాలలో జన్మభూమి సభను ఏర్పాటు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

రేమిడిచర్లలో జెడ్పీటీసీ సభ్యురాలి ఆవేదన

సత్తెనపల్లి మండలం భృగుబండలో జరిగిన జన్మభూమి సభలో కోడెల తనయుడు శివరామకృష్ణ పాల్గొని లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంచిపెట్టడం గమనించదగ్గ విషయం. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో తనకు అధికారులు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదంటూ జెడ్పీటీసీ సంతోషమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. నూజెండ్ల మండలం పెద్దారం గ్రామ సర్పంచ్ రాజారావు పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదంటూ నిలదీశారు. కొల్లూరు మండలం క్రాప గ్రామంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయంటూ గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. తాడేపల్లి 20వ వార్డులో జరిగిన జన్మభూమి సభలో పుష్కర ఘాట్‌ల కోసం కూల్చిన ఇళ్లను తిరిగి నిర్మించలేదని బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చినకాకానిలో సీపీఐ నేత మాట్లాడుతుండగా టీడీపీ నేతలు అడ్డుపడటంతో ఇరు వర్గాల మధ్య తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీంతో టీడీపీ నేతలు అక్కడ నుంచి జారుకున్నారు.



ఈపూరు మండలం ఊడిచర్లలో మరుగుదొడ్ల బిల్లులు ఇవ్వకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న దివ్యాంగురాలు

ప్లాట్ల అభివృద్ధి ఏమైంది ?

ఐనవోలు(తుళ్లూరురూరల్): రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్లను ఎప్పటికీ అభివృద్ధి చేస్తారంటూ ఐనవోలు రైతులు జన్మభూమిలో అధికారులను నిలదీశారు. తుళ్లూరు మండలం ఐనవోలులో జరిగిన సభకు ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ శాఖ కమిషనర్ పి.లక్ష్మీనరసింహ, స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్లాట్లు ఇచ్చి దాదాపు సంవత్సరం కావస్తున్న ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్లాట్లు ఇచ్చిన నెల రోజుల్లో అభివృద్ధి చేస్తామని చెప్పిన నాయకులు ఏమయ్యారని ప్రశ్నించారు. నిర్మాణ సంస్థల లారీల వేగానికి భూమిలో ఉన్న తాగునీటి పైపు లైన్లు పగిలిపోయాయని వాపోయారు. తాగునీటి పైపుల విషయంలో నిర్మాణ సంస్థ , ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను వివరణ ఇవ్వాలని లక్ష్మీనరసింహ ఆదేశించారు. అనంతరం ప్లాట్ల సమస్యను సీఆర్‌డీఏ డిప్యూటీ కలెక్టర సునీతను వివరణ కోరారు. పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన అవినీతి ఆరోపణలను విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో విద్యా, పంచాయతీ రాజ్, వెలుగు, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ప్రశ్నించిన రైతును అడ్డుకుంటున్న పోలీసులు

- ఐనవోలు పాలకులు, అధికారులను నిలదీసిన రైతులు

జన్మభూమి వేదికపై స్పీకర్ కుమారుడు



భృగుబండ జన్మభూమి సభలో మాట్లాడుతున్న స్పీకర్ కోడెల శివప్రసాద్ కుమారుడు శివరామ్

సత్తెనపల్లి: మండలంలోని భృగుబండ జన్మభూమి సభలో స్థానిక ప్రజాప్రతినిధులకు అవకాశం కల్పించలేదు. ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావుతోపాటు సభలో స్పీకర్ కోడెల శివప్రసాదరావు తనయుడు శివరామ్, టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ఆళ్ల సాంబయ్య సభలో ఆశీనులై ప్రసంగాలు చేశారు. అధికారులు కూడా ప్రేక్షక పాత్ర వహించారు. ఏ హోదాలో వీరు సభలు నిర్వహిస్తున్నారని ప్రజలు మండిపడ్డారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో పీ శ్రీనివాస్ పద్మాకర్, తహసీల్దార్ పీ శంకర్‌బాబు, మండల వ్యవసాయాధికారి వీ నరేంద్రబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాజ జన్మభూమి రసాభాస



వాగ్వాదం చేసుకుంటున్న టీడీపీ నేతలు, ప్రజలు

మంగళగిరి టౌన్: మండల పరిధిలోని కాజ, బేతపూడిలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో టీడీపీ నేతలు దౌర్జన్యానికి తెగబడ్డారు. స్థానిక సమస్యల గురించి మాజీ సర్పంచ్ ఏటుకూరి గంగాధర్ ప్రశ్నిస్తుండగా టీడీపీ నేతలు, విభిన్న ప్రతిభావంతుల కమిషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు 'ప్రభుత్వం గురించి మాట్లాడాలి, మీ సమస్యలు వినడానికి రాలేద'ని వ్యంగ్యంగా మాట్లాడారు. దీంతో ప్రజా సమస్యలు వినడానికా జన్మభూమి, మీ ఉపన్యాసాలు వినడానికా అని నిలదీశారు. దాంతో కోపగించిన కోటేశ్వరరావు వేలు చూపిస్తూ మీ సంగతి తేలుస్తానని అనడంతో సభలో గందరగోళం నెలకొంది. కొంతసేపు వాగ్వివాదాల అనంతరం పోలీసుల జోక్యంతో అధికారులు తమ ఉపన్యాసాలను కొనసాగించారు. దాంతో కోటేశ్వరరావు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త మన్నవ సుబ్బారావు అక్కడ నుంచి చల్లగా జారుకున్నారు.

కూరగాయ పంటల్లో సస్యరక్షణ చర్యలు

గుంటూరురూరల్:

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు చేపడుతున్న వివిధ రకాల నూతన వ్యవసాయ పద్ధతుల్లో కూరగాయ పంటలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని లాంఫాం కృషి విజ్ఞానకేంద్రం అగ్రానమీ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.గంగాదేవి తెలిపారు. ప్రస్తుతం పొడి వాతావరణంలో కూరగాయల పంటల్లో ఆశించే తెగుళ్లు, పురుగులను ముందుగా గుర్తించి సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.

పొట్ల కాయ, దొండ, బీర, సొర తదితర తీగల పంటల సాగులో సస్యరక్షణ చర్యలు

ప్రస్తుతం వేడి వాతావరణంలో కూరగాయల పంటల్లో ఎక్కువగా తెగుళ్లు, పురుగులు ఆశించే అవకాశాలున్నాయని వాటిని నివారించేందుకు చేపట్టాల్సిన పద్ధతులు

గుమ్మడి పెంకు పురుగులు : పిల్ల పురుగులు పెరుగుదల దశలో ఆకుల్లో పూలను, కొరికి తిని పిందెలను నాశనం చేస్తాయన్నారు. దీని నివారణకు కార్బరిల్ 3 గ్రాములు లేదా మలాథియాన్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలన్నారు.

ఆకు పురుగు : గొంగళి పురుగులు పంట పెరుగుదల దశలో, పూత దశలో ఎక్కువగా ఆశిస్తాయి, ఆకులను కొరికి తినేస్తాయి. దీని నివారణకు క్లోరిపైరిపాస్ 2.5 మిల్లీ లీటర్లు లేదా క్వినాల్‌ఫాస్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

దంతు ఈగ : పూత దశలో తల్లి ఈగలు పువ్వులపై గుడ్లను పెడతాయి. ఇవి పూత పిందెలలోకి చేరి కాయను తిని ఎదుగుదలను నిలిపివేస్తాయి. దీని నివారణకు పూత పిందె దశలో మలాథియాన్ 2 మిల్లీ లీటర్లు, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 10 రోజుల వ్యవధిలో పిచికారి చేస్తే ఈగలను గుడ్లతో సహా నివారించవచ్చు. 100 మిల్లీ లీటర్ల మలాథియాన్‌ను 100 గ్రాముల చక్కెర లేదా బెల్లంపాకంతో కలిపి లీటరు నీటికి కలిపి మట్టి ప్రమిదల్లో పోసి పొలంలో అక్కడక్కడ పెట్టడం వల్ల కూడా ఈ ఈగలను నివారించవచ్చు.

బూడిద తెగులు : ఆకులపై భాగాన బూడిద రంగులో చిన్న చిన్న మచ్చలు ఏర్పడి ఆకులు, పంతులు బారిపోయి ఎండిపోతాయి. దీని నివారణకు 1 మిల్లీ లీటరు ట్రైడిమార్ఫ్ లేదా 1 మిల్లీ లీటరు ట్రైనోకాఫ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేస్తే బూడిద తెగులును నివారించవచ్చు.



సొర పంట



బూడిద తెగులు



డాక్టర్ ఎం. గంగాదేవి
లాంఫాం కృషి విజ్ఞాన కేంద్రం అగ్రానమీ శాస్త్రవేత్త

వేరుకుళ్ళు తెగులు : దీన్నే ఎండు తెగులు అనికూడా అంటారు. భూమిలోపల పురుగులు వేర్లను తినేయడం వల్ల వేర్లు మొక్కకు ఆహారాన్ని అందించేందుకు వీలుపడదు. దీంతో మొక్క ఎండిపోయి దిగుబడి తగ్గిపోతుంది. దీని నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి మొక్కలు మొదలు తడిచే విధంగా పిచికారి చేయాలి. ట్రైకోడెర్మావిరిడి మందును ఎకరానికి 2-4 కిలోల చొప్పున భూమిలో పాదుల వద్ద తేమ ఉన్నప్పుడు చల్లగా ఉండే సమయాల్లో పోయాలి.



సెమిలూపర్ పురుగు (ఆకు, పూత, పిందెలను తినేస్తుంది)

సమగ్ర సస్యరక్షణ చర్యలు

విత్తనాలు విత్తుకునే సమయంలో వేసవిలో దుక్కిని వీలైనంత లోతుగా దున్నుకోవాలి. పంట మార్పిడి ద్వారా కొన్ని రకాల తెగుళ్లు, పురుగులను అరికట్టవచ్చు. మిథైల్ యూజినల్, వెనిగర్, పంచదార ద్రావణం 10 మిల్లీ లీటర్లు మట్టితో కలిపి ఎకరాకు 10 చోట్ల ముద్దలుగా పెట్టి పంతు ఈగల ఉనికిని గమనించాలి. తీవ్రతను బట్టి నివారణ చర్యలు చేపట్టాలి. కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. 100 గ్రాముల విత్తనాలకు ట్రైకోడెర్మావిరిడి 2 గ్రాముల చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. పైరు పెరుగుదల దశలో పూత వచ్చే వరకూ 5 శాతం వేపగింజల కషాయాన్ని 15 రోజులకు ఒకసారి పిచికారి చేసుకోవాలి. పెంకు పురుగులు ఆశించినట్టు గమనిస్తే 3 గ్రాముల కార్బరిల్ లేదా క్లోరి పైరిఫాస్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధమైన సస్యరక్షణ చర్యలు పాటించి పంట దిగుబడిని అభివృద్ధి చేసుకోవచ్చు.

వెర్రి తెగులు : ఆకులు ఈనెల మధ్య మందంగా చారలు ఏర్పడి పెళుసుగా మారి గిడసబారిపోయి, పూత, పిందె ఆగిపోతుంది. దీని నివారణకు తెగులు సోకిన మొక్కలను నాశనం చేయాలి. ట్రైమిథోయేట్ లేదా మిథైల్ డెమిటాన్ 2 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

మహిళలతో అనుచిత ప్రవర్తన



హాఫ్‌పేట పంచాయతీ వద్ద మహిళలు, గ్రామస్తులు



తంగెళ్లమూడి వద్ద ధ్వంసమైన పైపులైను

- హాఫ్‌పేటలో ఉద్రిక్తత
- రాజీ కుదరకపోవడంతో కేసు నమోదు

హాఫ్‌పేట(తెనాలి టౌన్): తెనాలి రూరల్ మండలం హాఫ్‌పేటలో డిసెంబర్ 31 అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జరిగిన స్వల్ప వివాదం రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తతకు దారితీసింది. పెదకాకాని మండల పరిధిలోని తంగెళ్ళమూడి గ్రామానికి చెందిన తొమ్మిది మంది యువకులు మద్యం తాగి బైకులపై వచ్చి హాఫ్‌పేటలో ముగ్గులు వేస్తున్న మహిళలతో అనుచితంగా ప్రవర్తించారు. స్థానికులు వారిని నిలువరించడంతో రెండు బైకులను అక్కడే వదిలివేసి పారిపోయారు. గత రెండు రోజులుగా రెండు గ్రామాల సర్పంచులు, పెద్దలతో జరిగిన రాజీయత్నాలు విఫలమయ్యాయి. బుధవారం ఉదయం హాఫ్‌పేట గ్రామస్తులకు తాగునీరు సరఫరా కాలేదు. విషయం ఏమిటని చూస్తే తంగెళ్ళమూడి నుంచి హాఫ్‌పేటకు మంచినీరు సరఫరా అయ్యే పైపులైన్లను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఇది కచ్చితంగా తంగెళ్ళమూడి యువకుల పనేనంటూ హాఫ్‌పేట గ్రామస్తులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. తంగెళ్ళమూడి అడ్డరోడ్డు వద్ద ప్రజలు కూర్చోవడానికి వేసిన రెండు సిమెంటు బల్లల్ని ఎవరో ధ్వంసం చేశారు. ఇది హాఫ్‌పేట వాసుల పనేనని తంగెళ్ళమూడి గ్రామస్తుల ఆరోపణ. పెదకాకాని సీఐ చంద్రమౌళి, తెనాలి రూరల్ ఇన్‌చార్జ్ సీఐ అశోక్‌కుమార్, తెనాలి ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, హాఫ్‌పేట సర్పంచ్ రవిచంద్రకుమార్, తంగెళ్ళమూడి సర్పంచ్ ఏసోబు, ఎస్ఐలు అనిల్ కుమార్, అశోక్‌కుమార్ ఇరు గ్రామాల పెద్దలతో మరోసారి చర్చించారు. పరిష్కారం కుదరకపోవడంతో మహిళలతో అనుచితంగా ప్రవర్తించిన యువకులపై కేసు నమోదు చేస్తున్నట్టు సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. తగిన చర్యలు తీసుకోవాలని తంగెళ్ళమూడి సర్పంచ్‌కు పెదకాకాని సీఐ చంద్రమౌళి సూచించారు.

యార్డుకు 53,328 బస్తాల మిర్చి రాక

కొరిటెపాడు(గుంటూరు): స్థానిక మార్కెట్ యార్డుకు బుధవారం 53,328 బస్తాలు మిర్చి రాగా, గత నిల్వలతో కలిపి 52,041 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.1,600 నుంచి రూ.9,500 వరకు ధర లభించింది. నాన్ ఏసీ ప్రత్యేక రకాలకు రూ.2,400 నుంచి రూ.10వేల వరకు ధర పలికింది. ఏసీ కామన్ రకం మిర్చి క్వింటాలుకు రూ.3వేల నుంచి రూ.9వేల వరకు ధర లభించింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.3,200 నుంచి రూ.9,700 వరకు ధర పలికింది. తాలు రకానికి రూ.1,000 నుంచి రూ.5వేల వరకు ధర లభించింది. యార్డులో ఇంకా 4,701 బస్తాలు ఉన్నాయి.

ఏఎన్‌యూలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- 60 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్
- ఈనెలాఖరుతో ముగియనున్న దరఖాస్తు గడువు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి రిజిస్ట్రార్ ఆచార్య కె. జాన్‌పాల్ బుధవారం నోటిఫికేషన్ జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీకి జారీ చేసిన మొదటి విడత పోస్టుల్లో భాగంగా ఆర్ట్స్, సైన్స్, ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ విభాగాల్లోను, వర్సిటీ సెంటర్ ఫర్ సైంటిఫిక్ సోషలిజంలో కలిపి 60 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. తొలివిడతలో జారీ చేసిన పోస్టుల్లో లైబ్రరీ సైన్స్, లైఫ్‌లాంగ్ లెర్నింగ్, ఉమెన్ స్టడీస్ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల్ని కూడా భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ సాంకేతిక కారణాల వల్ల నోటిఫికేషన్ జారీ చేయలేదు. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ఈనెల 4న ప్రారంభమై ఈనెల 25తో ముగుస్తుంది. ముద్రించిన రెండు సెట్ల దరఖాస్తులను ఈనెల 30వ తేదీలోగా వర్సిటీలో అందజేయాలి.

భర్తీ ప్రక్రియలో భాగంగా స్క్రీనింగ్ టెస్ట్

నోటిఫికేషన్ జారీతో రెగ్యులర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీలో తొలి అడుగు పడింది. పోస్టుల భర్తీలో భాగంగా ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించనున్నారు. పేపర్-1, పేపర్-2 కలిపి 300 మార్కులకు పరీక్ష నిర్వహించనున్నారు. ఒక్కో తప్పు జవాబుకు 1/3 నెగెటివ్ మార్కులుగా నిర్ణయించారు. స్క్రీనింగ్ టెస్ట్‌లో కనీసం ఓసీ కేటగిరీ అభ్యర్థులకు 40శాతం, బీసీ అభ్యర్థులకు 35శాతం, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ కేటగిరీల అభ్యర్థులకు 30శాతం మార్కులు వచ్చిన వారు ఓరల్ ఇంటర్వ్యూకు ఎంపికవుతారు.

ఈసారైనా పోస్టుల భర్తీ జరిగేనా?

వర్సిటీ రెగ్యులర్ అధ్యాపక పోస్టుల భర్తీ గత ఐదేళ్లుగా ఆశావహుల్ని ఊరిస్తూనే ఉంది. 2014లో అధ్యాపక పోస్టుల భర్తీ ప్రక్రియ సగం మేర పూర్తయి ఇంటర్వ్యూలు జరుగుతాయనే తరుణంలో నిలిచిపోయింది. అప్పటి నుంచి వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. సుదీర్ఘ విరామం అనంతరం ఇప్పుడు చేపడుతున్న భర్తీ ప్రక్రియ చివరి వరకు చేరుతుందా ? అనేది కూడా ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం పోస్టుల భర్తీలో నూతన విధానం ప్రవేశ పెట్టడం, హైపవర్ కమిటీ సిఫార్సు ద్వారా చేపట్టటంతో ఈ ప్రక్రియను సవాలు చేస్తూ కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించే ఆలోచనలో కూడా ఉన్నట్టు సమాచారం. పోస్టుల భర్తీపై ఏఎన్‌యూ న్యాయస్థానంలో కేవియట్ దాఖలు చేసినప్పటికీ భర్తీ ప్రక్రియ నిలిపివేయాలని కొందరు కోర్టును ఆశ్రయడం తథ్యమనే వాదనలూ వినిపిస్తున్నాయి.

భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

ఆర్ట్ గ్రూప్‌లో కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్-4, ఎకనామిక్స్-5, ఇంగ్లిష్-2, లా విభాగం-3, పొలిటికల్ సైన్స్-3, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్-4, రూరల్ డెవలప్‌మెంట్-1, తెలుగు, అండ్ ఓరియంటల్ లాంగ్వేజెస్-4, సైన్స్ గ్రూప్‌లో బయోటెక్నాలజీ-4, బోటనీ అండ్ మైక్రో బయాలజీ-4, కెమిస్ట్రీ-2, జియాలజీ-2, మేథమెటిక్స్-3, ఫార్మసీ-2, ఫిజిక్స్-1, స్టాటిస్టిక్స్-1, యూసిక్-1, జువాలజీ-2 , ఇంజినీరింగ్ గ్రూప్‌లో ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ -1, సివిల్ ఇంజినీరింగ్-2, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్-3, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్-2, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్-1, మెకానికల్ ఇంజినీరింగ్-2, సెంటర్ ఫర్ సైంటిఫిక్ సోషలిజం-1 పోస్టు ఉంది. రోస్టర్ తదితర వివరాలను www.a nu.ac.i n వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు.

'పెన్షన్‌దారుల' ఎన్నికలో ఉత్కంఠ

- రెండు ప్యానెళ్ళుగా పోటీ పడుతున్న పెన్షనర్లు
- నేడు ఎన్‌జీవో హోమ్‌లో పోలింగ్


పెన్షన్‌దారులతో బుధవారం రాత్రి సందడిగా ఉన్న ఎన్‌జీవో హోమ్

నరసరావుపేట : ఏపీ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంఘం నరసరావుపేట యూనిట్ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నరసరావుపేటలోనే 2018–20 మూడేళ్ళ కాల పరిమితి గల నూతన కార్యవర్గం కోసం పోటీ పడుతున్నారు. దీంతో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గత 2016లో అసోసియేషన్‌కు ఏకగ్రీవంగా ఎన్నికలు జరగ్గా, అంతకుముందు 2014లో కూడా పోటీ తీవ్రంగా జరిగింది. ప్రస్తుతం జరగనున్న ఎన్నికలను పర్యవేక్షించేందుకు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.సోమేశ్వరరావు, టీవీఎస్ఎస్ శర్మ నరసరావుపేటకు చేరుకున్నారు. ఈ యూనిట్‌లో 2,800 మంది పెన్షన్‌దారులు ఓటర్లుగా నమోదయ్యారు. ప్రకాష్‌నగర్‌లోని రెండో రైల్వే గేటు వద్దనున్న ఎన్‌జీవో హోమ్‌లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు నాలుగు పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ అనంతరం సాయంత్రం 5 గంటలకు లెక్కింపు జరగనుంది. ఎన్నికల అధికారులుగా పొన్నూరుకు చెందిన ఎస్.ప్రసాద్, పిడుగురాళ్ళకు చెందిన టి.శేషగిరిరావు, ఎస్‌ఎం.సుభానీ వ్యవహరించనున్నారు.

రెండు ప్యానెళ్ల పోటీ..

కాగా సభ్యులు రెండు ప్యానెల్స్‌గా విడిపోయి పోటీ చేస్తున్నారు. ఒక ప్యానెల్ తరపున అధ్యక్షుడిగా రాష్ట్రపతి అవార్డు గ్రహీత కనపర్తి ఇమ్మానియేలు, సహాధ్యక్షుడిగా కొండ్రగుంట మరియన్న, ఉపాధ్యక్షులుగా భాస్కరుని వెంకటహనుమంతరావు, పచ్చల నాగభూషణం, యర్రంశెట్టి రామమోహన గణపతి నాగేశ్వరరావు, డి.శ్రీరామమూర్తి, నంద్యాల నాగిరెడ్డి, కార్యదర్శిగా దాసరి బాలయ్య, సహాయ కార్యదర్శిగా ఆర్.కొండలరావు, కుందా ప్రభాకరరావు, గోనె నరసయ్య, షేక్ శుభాని, గంజి సత్యవేత సుమర్తమ్మ, కోశాధికారిగా తూబాటి అప్పారావు పోటీ చేస్తున్నారు. అలాగే, రెండో ప్యానెల్‌లో అధ్యక్షుడిగా మానం సుబ్బారావు, సహాధ్యక్షుడిగా గుమ్మడి రాఘవయ్య, కార్యదర్శిగా సోము చంద్రశేఖరగుప్తా, కోశాధికారిగా కుందువర్తి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా జి.సుబ్బారావు, జి.సోమిరెడ్డి, కె.రత్నరాజు, ఆర్.బాలకొండయ్య, షేక్ హస్సేన్‌షా, సంయుక్త కార్యదర్శులుగా ఏ.ప్రకాశరావు, డి.నరసింహమూర్తి, జి.సత్యనారాయణ, కె.కోటిరెడ్డి, వై.వందనం పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కడా పార్టీల ఊసే లేకుండా అభ్యర్థులు పోటీ పడటం విశేషం.



ఈనెల 5, 6 తేదీలలో నరసరావుపేటలో ఈశ్వర్ ఫెస్ట్–2018 నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు

మా.. తుఝే సలామ్!

ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని పలు కూడళ్లలో దేశభక్తి గేయాలకు అనుగుణంగా డ్యాన్స్‌లతో విద్యార్థులు సందడి చేశారు. కాగా ఫెస్ట్‌లో భాగంగా శుక్రవారం రంగోలి, డ్యాన్స్, లఘుచిత్రాల పోటీలు, 6వ తేదీ జాతీయ స్థాయి టెక్నికల్ పేపర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల కార్యదర్శి షేక్ కరీమ్ మొహిద్దీన్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.మూర్తిరావు గోఖలే తెలిపారు. – నరసరావుపేట రూరల్

ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏఐవైఎఫ్ ధర్నా

రేషన్ డీలర్ల అక్రమాలను అడ్డుకోవాలని డిమాండ్


ఆర్డీవో కార్యాలయ ఏవో లక్ష్మయ్యకు వినతి పత్రం అందిస్తున్న ఏఐవైఎఫ్ నాయకులు

నరసరావుపేట ఈస్ట్ : పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యాన్ని డీలర్లు దొడ్డిదారిన విక్రయించుకుంటున్నారని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ఏరియా కార్యదర్శి వైదన వెంకట్ మాట్లాడుతూ పట్టణంలోని రేషన్ డీలర్లు పేదలకు బియ్యం పంపిణీ చేయకుండా అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఒకటి నుంచి 3వ తేదీలోపు బియ్యం అయిపోయాయంటూ, ఆన్‌లైన్ సిస్టమ్ పని చేయడం లేదంటూ పేదలను మోసం చేస్తున్నారని, బియ్యానికి బదులు డబ్బులు తీసుకోవాలంటూ ఒత్తిడి తీసుకువస్తున్నారని తెలిపారు. ఈ మేరకు రేషన్ కార్డుదారుల వేలిముద్రలు తీసుకుంటూ బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకుని డీలర్ల ఆగడాలను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు.

విద్యార్థులకు సమయపాలన అవసరం

యండమూరి వీరేంద్రనాథ్



యండమూరిని సత్కరిస్తున్న కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ వైవీ నారాయణ

నరసరావుపేట రూరల్ : విద్యార్థులు సమయపాలన పాటించడం ద్వారా ఉజ్వల భవిష్యత్ సాధించవచ్చని ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్ తెలిపారు. తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం యాక్సిక్ బ్యాంక్ సౌజన్యంతో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న యండమూరి మాట్లాడుతూ సమయాన్ని సరైన మార్గంలో సద్వినియోగపర్చుకోవాలని హితవు పలికారు. కేవలం చదువు ద్వారానే అభివృద్ధి సాధించలేరని, సామాజిక దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ధ్యానంలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ వైవీ నారాయణ, యాక్సిక్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ సురేష్, బ్రాంచ్ మేనేజర్ పవన్ మహేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రాజీ పడనందుకే దళితులపై కౌంటర్ కేసు


దళితులపై దాడిని నిరసిస్తున్న పీడీఎం, మాల మహానాడు, ప్రజా కళామండలి, బీసీ సంఘాల నాయకులు

నరసరావుపేట టౌన్ : రాజీ పడనందుకే దళితులపై అక్రమంగా కౌంటర్ కేసులు నమోదు చేశారని పీడీఎం రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వరరావు, కేవీపీఎస్ రాష్ట్ర కార్యదర్శి కె. కృష్ణ విమర్శించారు. ఎన్జీవో హోంలో బుధవారం పలు ప్రజా, దళిత, బీసీ సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతిపాడు మండలం, పెదగొట్టిపాడు గ్రామంలో దళితులపై అగ్రవర్ణాల దాడిని తీవ్రంగా

గొట్టిపాడు దాడిని ఖండించిన ప్రజా, దళిత సంఘాలు

ఖండించారు. గత నెల 31వ తేదీ దళితులపై అగ్రవర్ణాలు దాడి చేసి కులం పేరుతో దూషించారన్నారు. రెండో రోజు మరో మారు దాడికి పాల్పడి హత్య చేసేందుకు కుట్రపన్నారని ఆరోపించారు. దీంతో పాటు పవిత్రమైన ప్రార్థనా మందిరంలో చొరవడి మహిళల పట్ల అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూడు ఘటనలు పోలీసుల సమక్షంలోనే జరిగినా అధికార పార్టీ ఒత్తిడితో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని విమర్శించారు. బాధితులు రాజీపడకపోవడంతో 35 మంది దళితులపై తప్పుడు కౌంటర్ కేసులు దాఖలు చేశారన్నారు. అగ్రవర్ణ హంతక మూకలకు మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అండదండలు ఉండటంతో చర్యలకు పోలీసులు వెనుకాడుతున్నారని తెలిపారు. దళితులకు న్యాయం జరగకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయడంతో పాటు దళితులపై దాడికి పాల్పడ్డ వారిని తక్షణమే అరెస్ట్ చేసి గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాకళామండలి రాష్ట్ర కోశాధికారి ఉన్నం నాగేశ్వరరావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదా జాన్‌పాల్, పలు సంఘాల నాయకులు పి సాంబశివరావు, కె స్వరూప్, పుప్పాల బుల్లెబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు

ఆటో డ్రైవర్లకు డీఎస్పీ హెచ్చరిక


ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ కె. నాగేశ్వరరావు, పక్కన సీఐలు శివప్రసాద్, సురేంద్ర తదితరులు

నరసరావుపేట టౌన్ : సీరియల్ నంబర్ లేని ఆటోలను సీజ్ చేస్తామని డీఎస్పీ కె. నాగేశ్వరరావు ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆటోలకు సీరియల్ నంబర్ జారీ చేస్తున్న కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రతి డ్రైవర్ వ్యక్తిగత వివరాలతో పాటు వాహన పత్రాలను స్టేషన్‌లో సమర్పించి సీరియల్ నంబర్ తీసుకోవాలన్నారు. వాహన వెనుక భాగంలో కనిపించే విధంగా సీరియల్ నంబర్లు ఉండాలని చెప్పారు. డ్రైవర్ సీటు వెనుక భాగంలో వివరాలతో కూడిన పట్టికను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన ఆటో డ్రైవర్లపై తొలుత జరిమానా, ఆ తర్వాత తప్పు చేస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. పట్టణంలో సుమారు 15 వందల ఆటోలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. ఇప్పటికే వెయ్యి ఆటోలకు సీరియల్ నంబర్లు ఇచ్చామని తెలిపారు.
మిగిలిన వాటికి కూడా త్వరలోనే కేటాయిస్తామన్నారు. నేరాల నియంత్రణలో భాగంగా ప్రతి ఆటోకు పోలీస్ శాఖ సీరియల్ నంబర్లు కేటాయిస్తోందని చెప్పారు. ఆయన వెంట వన్ టౌన్, టూ టౌన్ సీఐలు శివప్రసాద్, సురేంద్ర ఉన్నారు.

చితికిపోయాం భయ్యా



'భయ్యా.. ఢిల్లీలో చదువుకుంటూ రంజాన్ సెలవులకు ఇంటి కొచ్చా. స్కూటర్‌లో వెళుతూ యాక్సిడెంట్ అయ్యింది. కొన్ని రోజులకు ఇన్‌ఫెక్షన్ అని రెండు కాళ్లపై ఉన్న చర్మం తీసేశారు. బెంగళూరులో ఇప్పటికే ఆస్పత్రులకు రూ.5 లక్షల వరకు ఖర్చు పెట్టేశాం. ఆరోగ్యశ్రీకార్డు చూపిస్తే పనిచేయదని చెప్పినారు. మా అమ్మానాన్న డబ్బులు ఖర్చుపెట్టి చూపించే పరిస్థితి లేదు. ఆదుకోండి..భయ్యా' అంటూ చింతపర్తికి చెందిన ఇర్ఫాన్‌ఖాన్ జననేతకు విన్నవించారు. – చిత్తూరు అర్బన్

డైరీ ఆవిష్కరణ



వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ డైరీని వాయల్పాడు మండలం బీద వాండ్లపల్లెలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ప్రజా సంకల్పయాత్రలో భాగంగా అటువైపు పాదయాత్రగా వెళ్తున్న జగనన్నను టీచర్స్ ఫెడరేషన్ నాయకులు కలిశారు. డైరీ ఆవిష్కరించాలని కోరారు. అనంతరం హెల్త్‌కార్డ్, సీపీఎస్ విధానం వంటి పలు సమస్యలను జననేత దృష్టికి తీసుకొచ్చారు.

– సాక్షి, చిత్తూరు

ఇండ్లు, పింఛన్లు ఇవ్వలేదు సామీ



వాయల్పాడు మండలం యక్కవాండ్ల పల్లెకి చెందిన వృద్ధులు పాదయాత్రలో జగన్ మోహన్‌రెడ్డిని కలిశారు. అన్ని అర్హతలున్నా పింఛన్లు, ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం తమను వేధిస్తోందని ఫిర్యాదు చేశారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. – సాక్షి, చిత్తూరు

'ఆయుష్షు' పోయండి



'సారూ.. ఆయుష్షు వైద్య విభాగంలో స్వీపర్ కమ్ నర్సింగ్‌గా పనిచేస్తున్నాం. మా సెంటర్‌లో డాక్టర్ చనిపోతే ప్రభుత్వం ఆ పోస్టును భర్తీ చేయలేదు. పైగా డాక్టర్ లేనందున మీకింక పనిలేదని చెబుతా ఉండారు. నెలకు రూ.6,700 వేతనంతో పనిచేస్తా ఉండాం. రెండేళ్లుగా జీతాలు కూడా ఇవ్వలేదు' అంటూ ఎర్రావారిపాళెం ఆయుష్ డిస్పెన్సరీలో పనిచేస్తున్న గిరిబాబు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించారు. పీలేరు నియోజకవర్గం చింతపర్తి వద్ద ప్రజాసంకల్పయాత్రలో జననేతకు వినతిపత్రం అందచేశారు.

– చిత్తూరు అర్బన్

మా బతుకుల్లో వెలుగు లేదన్నా..



పలమనేరు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణంతో తమ బతుకుల్లో వెలుగు లేకుండా పోయిందని కలికిరి మండలంలోని పలువురు మైనారిటీలు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించారు. మైనారిటీల తరఫున న్యామతుల్లా మాట్లాడుతూ గతంలో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముస్లింలకు న్యాయం జరిగిందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఎన్నో పేద కుటుంబాలకు మేలుజరిగిందన్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదువుకున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓసీ జాబితాలో ఉండి ఆర్థికంగా కష్టాలు పడుతున్న పఠాన్, సయ్యద్, మొఘల్ కులాలను బీసీ–ఈ జాబితాలోకి చేరిస్తే తమ పిల్లలు బాగుపడుతారని విన్నవించారు.

Praja Sankalpa Yaatra

వినతులు వింటూ..



చింతపర్తిలో సమస్య చెబుతున్న అవ్వ..

- జ'గ'నానందం!



అభిమాన నేత కోసం ఎదురు చూస్తున్న చిన్నారులు

- ప్రగతి సారథి నీవే



మహిళా కండక్టర్ల సమస్యలు తెలుసుకుంటూ..

- పోటెత్తిన అభిమానం



పోటేకులవారిపల్లె వద్ద పార్టీ జెండా ఆవిష్కరణ..

- రాఖీ బంధం



- ఆప్యాయ పలకరింత



చింతపర్తిలో ఆప్యాయంగా పలకరిస్తూ..



అవ్వా బాగున్నావా..



భయ్యా..! ఇవీ మా సమస్యలు



అవ్వా..! మంచిరోజులొస్తాయ్..



చల్లంగుండు బేటా!



అన్నా..! హ్యాపీ న్యూ ఇయర్



జెండాచేతబట్టి గుర్రంపై యువత స్వాగతం

ప్రజా సంకల్ప యాత్ర

చిత్తూరు జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభ వేదికపైకి అభిమానుల మధ్య నుంచి వెళ్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



రైతు బతుకుల్లో... పాలు పొంగిస్తా!



మెరిసిన సంతోషం

నాలుగేళ్ల పాలన
నలిగిపోతున్న రైతన్న
అప్పుల కుప్పే తోడన్నా..
పాడి బతుకుకు దిక్కు లేదన్నా..
జిల్లాలో కర్షకుడి దీన స్థితి చూడన్నా..
అంటున్నా.. అన్నదాతకు వెన్నుదన్నుగా నిలుస్తానని..
శ్రమజీవుల ముఖంలో చిరునవ్వు చూస్తానని..
జననేత ఇచ్చిన భరోసా కొండంత ధైర్యాన్నిచ్చింది.

కలికిరి సమీపంలో రాజన్న బిడ్డకు అభివాదం చేస్తున్న స్థానికులు



చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో బుధవారం సాగిన ప్రజాసంకల్ప యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.



ఉరిమిన ఉత్సాహం : చింతపర్తి వద్ద డప్పు కొడుతున్న యువత



గండబోయనపల్లె శివారులో పాదయాత్రగా వస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి